మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 2 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## విద్యానిధికి మంచి స్పందన : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ విద్యానిధికి మంచి స్పందన వస్తోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ విద్యానిధి చెక్కులను దాతలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి నెలలో మొత్తం సుమారు 8 లక్షల 50 వేల రూపాయలు వచ్చాయని శనివారం 3 లక్షల 37 రూపాయలు విద్యానిధికి సంబంధించిన చెక్కులను కలెక్టర్‌కి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఫిబ్రవరి నెలలో సుమారు 40 లక్షల రూపాయల దాకా విద్యానిధికి విరాళాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా నిధి కోసం జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా నిధులు సమకూర్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. ఈ విద్యానిధినిపేద విద్యార్థుల

మిగతా 2లో

## పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లాకు చెందిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతలను నోడల్ అధికారులకు అప్పగించారు. ఇప్పటికీఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాలకు సిద్ధంచేయగా ఎన్నికల పర్యవేక్షకులకు సంబంధించి 12 మంది అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో అంశంపై ఒక్కో అధికారిని నియమించి పర్యవేక్షించ బాధ్యతను అప్పగించారు. ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేసినా ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డీఈవో గోవిందరాజు మాన్ పవర్ మేనేజ్మెంట్, డిఆర్‌డిఓ మొగులప్ప బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్, డీటీవో మెగా గాంధీ రవాణా, పిఆర్‌డిఈ జ్యోతి శిక్షణ,

మిగతా 2లో

## రహస్యమంతనాలు లేవు

### - సీఎం రేవంత్ రెడ్డి వెంటే తాము
### - విపక్ష కుట్ర ప్రచారాన్ని నమ్మవద్దు
### - నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది ఎమ్మెల్యేలు రహస్య మంతనాలు జరిగాయని పాలమూరు ఉమ్మడి జిల్లాకు చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫామ్ హౌస్ లో రహస్య మంతనాలు జరిపారని అందులో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారంటూ ప్రారంభమైన ప్రచారం జోరందుతుంది. దీనికి ఫాలోఅప్ గా శనివారం కంట్రోల్ కమాండ్ సెంటర్లో పలువురు మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారని ఇందులో అధికారులు ఎవరు రావద్దంటూ ఆదేశాలు వెళ్ళినట్లు వస్తున్న వార్తలు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. ఇది కాంగ్రెస్ పార్టీలో ముసలమంటూ కొందరు, కేరళలో లిక్కర్ పాలసీ లో కవిత హస్తము ఉన్నట్లు వస్తున్న వార్తల ప్రచారంని డైవర్ట్ చేసేందుకు కేసిఆర్ శుక్రవారం ఫామ్ హౌస్ లో రైతులతో మాట్లాడుతూ అన్ని చూస్తున్న నేను కొడితే ఎలా ఉంటుందో అంటూ చేసిన వ్యాఖ్యలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వ్యతిరేకత వార్తలు విస్తృత ప్రచారం చేస్తున్నారన్న వాదన కూడా వినిపిస్తుంది. అయితే ఈ విషయంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సీఎంకు గాని ప్రభుత్వంలోని ఏ మంత్రికి పార్టీకి తాము వ్యతిరేకం కాదని అన్నారు. రహస్య భేటీ అంటూ ప్రచారం జరుగుతున్న 10 మంది ఎమ్మెల్యే పేర్లను కూడా తప్పుడు ప్రచారమే అంటూ ఖండించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమో వద్దని కూడా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కోరారు.

## అన్ని రకాల వస్త్రాలకు ఆఫర్లు

### - సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభంలో ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి
### - పలు వస్త్రాలను ప్రదర్శించిన సినీ తార కుమారి ఊర్వశి రౌతేలా







**పాలమూరు మేజర్ న్యూస్ :** సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో అన్ని రకాల వస్త్రాలకు ప్రత్యేక ఆఫర్లు ఇవ్వడం అభినందనీయమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ ఎదురుగా ఏర్పాటుచేసిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. సినీ తార కుమారి ఊర్వశి రౌతేలా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వస్త్ర వ్యాపారంలో ప్రత్యేక గుర్తింపు పొందిన సంస్థ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అన్నారు. 39వ బ్రాంచ్ ను మహబూబ్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేశారని తెలిపారు. షాపింగ్ మాల్ లోని అన్ని రకాల వస్త్రాలు ధరలు స్థానిక ప్రజలను ఆకర్షించేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.తాను ధరించిన వస్త్రాలు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లోనివేనని, తనకు ఎంతో నచ్చాయని చెప్పారు. వివాహ శుభ కార్యాలను దృష్టిలో ఉంచుకొని అన్ని తరాలకు అన్ని తరగతులను అలరించే వైవిధ్య భరితమైన వస్త్రలను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు.

2లో

## వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిన ఘనత కెసిఆర్

### - అన్నదాతలకు చేయూతనివ్వడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం
### - వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
### - మాజీ మంత్రి, బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని,వ్యవసాయరంగాన్ని పూర్తిగా విస్మరించి అన్నదాతల మనోఒధైర్యాన్ని దెబ్బతీస్తోందని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడుతో జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు వేరుశెనగ డంపింగ్ ను పరిశీలించి, అక్కడే ఉన్న రైతులను కలిసి,వారి బాధ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండదండగా నిలిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారిని విస్మరిస్తూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
ఆదివారం
2 ఫిబ్రవరి 2025

## విద్యానిధికి మంచి స్పందన

(మొదటి పేజీ తరువాయి)

చదువుకు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైతే అత్యవసరమైన అవసరాలు ఉన్నాయో వాటి ఏర్పాటుకు వినియోగిస్తామని ఆయన చెప్పారు. విద్యా నిధి ఉపయోగించి కొన పాలమూర్ హైస్కూల్‌లో సిసి టీవి లను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఈ నెల 6- 9 వ తేది వరకు విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలకు జిల్లా విద్యార్థులు పోతున్నారని వారి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయల ను అందిస్తున్నామని ఆయన చెప్పారు. విద్యా నిధికి అండగా నిలిచి పేద విద్యార్థుల విద్యకు అండగా నిలిచేందుకు విద్యానిధికి విరాళాలు తమవంతు సహకారం అందించాలని మరోసారి మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్, విద్యా నిధి దాతలు పోతన్ పల్లి మోహన్ రెడ్డి, రాషెద్ ఖాన్, ఆంజనేయులు, మద్దూరు, రాఘవేందర్, మున్సిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆర్పీలు, ఆర్టీక్యూ రమాకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

డీఏవో జాన్ సుధాకర్ సామగ్రి మేనేజ్మెంట్, జెడ్పీ సీఇఓ భాగ్య లక్ష్మి ఎంసీఎంసీ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, ఆంజనేయులు ఎక్స్పెండిచర్ మానిటరింగ్ మేనేజ్మెంట్, డిసిఓ సుదర్శన్ పరిశీలకులు, అంజయ్య బ్యాలెట్ పేపర్ మేనేజ్మెంట్, ఎంఏ రషీద్ మీడియా మేనేజ్మెంట్, యోగానంద్ హెల్ప్ లైన్ గ్రీవెన్స్, డిపిఓ కృష్ణ రిపోర్ట్స్ రిటన్స్ మేనేజ్మెంట్ వ్యవహరిస్తారని కలెక్టర్ వెల్లడించారు.

## వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిన ఘనత కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)



కారణంగానే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.గంత 423 రోజుల్లో 412 పైచిలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నీటిని అందించేలా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం రైతులపై వారికున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.అలాగే రైతుబంధులోనూ కోత పెడుతున్నారని, పథకాల అమలుపై కాలయాపన తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు.ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తామని ఆయన అన్నారు. గద్వాల్ మార్కెట్ లో వేరుశెనగకు (%మీఖా%) కనీస మద్దతు ధర 6783 గా ఉంటే మార్కెట్లో మాత్రం అతి తక్కువ అంటే ఎం ఎస్ పి కంటే తక్కువ ధరకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎం. ఎస్. పి కంటే ఎక్కువ ధరలను ఇచ్చి, రైతులను ఆదుకునిందని ఆయన గుర్తు చేశారు.ఎన్నికల వేళ రైతాంగానికి ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేవరకు తమ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,పటేల్ జనార్ధన్ రెడ్డి,మోనేష్, మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,శ్రీ రాములు, బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఊరేగింపులు ధర్నాలు చేయరాదు మహబూబ్‌నగర్ ఎస్.పీ. జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 1 ఫిబ్రవరి నుండి 01 మార్చ్ వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని మహబూబ్ నగర్ ఎస్.పీ జిల్లా ఎస్పీ డి.జానకి ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని పేర్కొన్నారు.

# బిటి రోడ్ల నిర్మాణానికి రూ : 10 కోట్ల నిధుల మంజూరు

### - వనపర్తి నియోజకవర్గ పరిధిలోని %హజ,ఌ% ఆవాస ప్రాంతాల రోడ్లకు మహర్దశ - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

### - సీఎం రేవంత్ రెడ్డి. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిఒ71 ప్రకారం తండాలరోడ్ల నిర్మాణానికి 6 కోట్ల రూపాయలు 78 ప్రకారం %హజ% కాలనీలలో %జజ% రోడ్ల నిర్మాణానికి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ %+హ% లు జారీ చేసిన ప్రభుత్వం ఈ నిధుల ను మంజూరు చేసిందని అందుకు సహకరించినరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గిరిజన తండాలకు, ఎస్సీ కాలనీలలో రోడ్ల నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రతిపాదనలతో కూడిన అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు 16 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జీవోలను జారీ చేసింది దీంతో నియోజకవర్గం పరిధిలోని పలు తండాలకు రహదారుల నిర్మాణం, నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈరహదారులనిర్మాణంతో పల్లె ప్రాంతాల్లోని ఆవశ్రప్రాంతాలన్నింటికీ రోడ్డు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ నిధుల మంజూరీకి సహకరించిన ప్రభుత్వ పెద్దలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## అచ్చంపేట తాలూకా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### - నూతన అధ్యక్షులు తాటికొండ గిరి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:**ఫోటో యూనియన్ కుటుంబానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తాటికొండ గిరి అన్నారు. శనివారం పట్టణ సమీపంలోని ఏసిఆర్ ఫంక్షన్ హాలులో అచ్చంపేట తాలూకా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా ఫోటోగ్రఫి పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు అనంతరం అచ్చంపేట తాలూకా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా తాటికొండ గిరి (స్మైలీ ఫోటో స్టూడియో), ప్రధాన కార్యదర్శి సభావట్ బాల్ రామ్, కోశాధికారి నాయకుపు సలేశ్వరం, ప్రచార కార్యదర్శి పిల్లి బాలరాజు లు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తాటికొండ గిరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఫోటో యూనియన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్లకు సహాయ సహకారాలు అందించడానికి జిల్లా రాష్ట్ర కమిటీతో కలిసి ముందుకు వెళ్తానన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కోలంటి భీమాచారి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు %%. చంద్రమౌళి, జిల్లా అధ్యక్షులు నేతాజీ గౌడ్, తాజా మాజీ అధ్యక్షుడు కుంభం నారాయణ గౌడ్, అచ్చంపేట మాజీ అధ్యక్షులు గురుస్వామి గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు, ఫోటో యూనియన్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## విజయం సాధించడానికి తపన ఉండాలి : తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె.రామ్ రెడ్డి



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఇటీవల మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన 68వ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ అండర్ 17 బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర బాల బాలికల జట్లు విజయం సాధించిన సందర్భంగా సోమవారం హైదరాబాదులోని విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టుకు తెలంగాణ స్కూల్ డైరెక్టర్ ఈ.వీ. నర్సింహారెడ్డి జాతీయస్థాయి పోటీలలో విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ బాలికల జట్టుకు అనంతరం తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కె.రామ్ రెడ్డి మాట్లాడుతూ తపన ఉంటనే మరిన్ని విజయాలు సాధించా వచ్చని క్రీడాకారులను తెలిపారు. జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర బాల బాలికల జట్లు విజయం సాధించడంతో తెలంగాణ వ్యాప్తంగా పాఠశాల క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షకుల క్రీడాకారుల కృషితో ఈ విజయం సాధించినందుకు మహబూబ్ నగర్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శారద బాయి, వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజ్, మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జియావుద్దీన్, హ్యాండ్ బాల్ ఎన్.ఐ.ఎస్ కోచ్ మహమ్మద్ అహ్మద్ హుస్సేన్, ప్రదీప్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బడ్జెట్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఊరట



**కృష్ణ మేజర్ న్యూస్ :** పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఊరట లభించిందని పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు డీ. శేఖర్, గౌరవ అధ్యక్షులు ఎన్.శివరాజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు బడ్జెట్ లో కొత్త ఇన్కమ్ టాక్స్ స్లాబ్ రేట్లు తగ్గిస్తూ మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు 12 లక్షల వరకు నో టాక్స్ రిలీఫ్ ను అందించడం హర్షదాయకమన్నారు. సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న చిరకాల వాంఛ మధ్యతరగతి, ఉద్యోగుల వారి ఆశయాల కలలను తీర్చిన కేంద్ర ప్రభుత్వా బడ్జెట్ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, లకు పిఆర్టియుటిఎస్ మండల శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని రకాల వస్త్రాలకు ఆఫర్లు

(మొదటి పేజీ తరువాయి)





ప్రజలంతా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో సందర్శించి ప్రత్యేక ఆఫర్ల అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రజలకు నాన్యమైన వస్త్రాలను అందించాలని, స్థానిక ప్రజలను దృష్టిలో ఉంచుకొని ధరలు తక్కువగా ఉండేలా చూడాలని సూచించారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్లు సురేష్, అభినయ్, రాకేష్, కేశవ్ మాట్లాడుతూ మహబూబ్నగర్ పరిసర ప్రాంత వస్త్రాల అభిరుచులను దృష్టిలో ఉంచుకొని సౌత్ ఇండియా షాపును ఏర్పాటు చేశామన్నారు. భారతీయ సాంప్రదాయ దుస్తులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ధరలోను నాణ్యతలోనూ ప్రత్యేకత చాటుతున్నామని, తమ షోరూమ్ ఇస్తున్న కాస్ట్ - టు- కాస్ట్ అమ్మకాలను ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సినీ తార ఊర్వశి రౌతేలా పలు రకాల స్టాల్ లను సందర్శించి, వస్త్రాల ధరలు ప్రత్యేకతలను వివరిస్తూ ప్రదర్శించారు. ఇటీవల విడుదలైన డాకు మహారాజు చిత్రంలో హీరో బాలకృష్ణతో నటించిన సినిమాలో "దబిడి దిబిడి, దబిడి దిబిడి పాటకు స్టెప్పులేసి అహుతులను, యువతను అలరింపచేశారు. కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, రాజకీయ ప్రముఖులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





## మధ్య తరగతి వేతన జీవులకు ఒక వరం ఈ బడ్జెట్ - బొల్లం సునీల్ కుమార్ తపస్ జిల్లా అధ్యక్షులు

**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** 2025 –26 ఆర్థిక సంవత్సరానికి గాను శనివారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సగటు వేతన జీవులకు ఎంతో ఊరట కలిగించేటువంటి అంశము ఇన్కమ్ టాక్స్ తగ్గింపు. గతంలో వార్షిక ఆదాయము ఏడు లక్షల లోపు ఉన్న వారు టాక్స్ మినహాయింపును పొందారు. ప్రస్తుత బడ్జెట్లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారు కూడా ఆదాయపన్ను నుండి పూర్తి రిబేట్ ప్రకటించడం ఎంతో ఆనందించాల్సిన విషయం. స్టాండర్డ్ డిడక్షన్ ను కలుపుకొని మరొక 75000 కూడా మినహాయింపు కలదు. మొత్తం 12 లక్షల 75 వేల రూపాయలు ఆదాయం ఉన్నవారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. గతంలో 12 లక్షల ఆదాయం ఉన్నవారు సుమారుగా 80 వేల రూపాయల టాక్స్ చెల్లించేవాళ్లు కానీ ప్రస్తుత బడ్జెట్లో టాక్స్ స్లాబ్ ప్రకారం వారు చెల్లించే టాక్స్ సున్నా. ఇది సగటు ఉద్యోగులకు వేతనజీవులకు ఎంతో ఊరట కలిగించే అంశం. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు ,ప్రధానమంత్రి మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉప్పల వెంకటేష్‌ను కలిసిన ఎల్లికట్ల గ్రామస్తులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్వాహకులు శనివారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్లికట్ట గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన చెన్నకేశవ స్వామి దేవాలయానికి సహకరించాలని కోరినట్లు వారు తెలిపారు, ఉప్పల వెంకటేష్ సానుకూలంగా స్పందించారని, ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, ఎల్లికట్ట గ్రామస్తులు భీమయ్య, కేశవులు, కృష్ణ, సత్యనారాయణ ,రవి, కుర్మయ్య ,బాల చెన్నయ్య, ఆంజనేయులు, వేణు, చెన్నయ్య ,శ్రీకాంత్, వెంకటయ్య, కృష్ణయ్య, రమేష్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## జములమ్మ అమ్మవారి జాతర మహోత్సవం





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సి లో వెలసిన శ్రీ శ్రీ జములమ్మ అమ్మవారి 9 వ వార్షిక మహోత్సవం పురస్కరించుకొని ఈ నెల 3 సోమవారం నుంచి రెండు రోజుల పాటు జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తేదీ 3 సోమవారం ఉదయం 7 గంటలకు అమ్మవారికి గంగాస్నానం, ప్రత్యేక పూజలు,ఉత్సవ విగ్రహం పూజారి ఇంటి నుంచి పల్లకి సేవ,పలు కార్యక్రమాలతో పాటు సాయంత్రం 5 గంటలకు ప్రభోత్సవం , తేదీ 4 మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక అలంకారోత్సవం, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజా ఆరాధనలు,సాయంత్రం 5 గంటలకు రథోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకోవాలన్ని కమిటీ సభ్యులు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఉబ్బడి తండా గ్రామపంచాయతీలోని కుసుమహ మ్మద్ పల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఆరు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గిరిజన తండాలు అభివృద్ధి చెందాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కోయిలకొండ మాజీ ఎంపీటీసీ యాదవ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విటల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మహేందర్ నాయక్, రవి నాయక్ ,తౌరియా నాయక్, భాస్కర్, పొట్టి రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## 30 యేండ్లు దాటిన ప్రతి ఒక్కరికి ఉచితంగా మధుమే హ వ్యాధిపరీక్షలు

### : జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఉచితంగా మధుమేహ వ్యాధి (షుగర్) పరీక్షలు నిర్వహించబడునని జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశానుసారం ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తేదీ నుండి గ్రామాల్లో బీద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికి మధుమేహం షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు గ్రామాల్లోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాలుగో తేదీ నుండి ప్రభుత్వాసుపత్రిలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయబడునని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు అంతేకాక షుగర్ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి వ్యాధి నివారణ రోగనిర్ధారణ చికిత్సను బలోపేతం చేసే అవకాశాలను తెలుసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశం అని అన్నారు వ్యాధి లక్షణాలు తరచుగా మూత్ర విసర్జన అధిక దాహం విపరీతమైన ఆకలి బరువు తగ్గడం అలసట తిమ్మిరి ఊబకాయం అనారోగ్య ఆహారం శారీరక శ్రమ ఆరోగ్య సమస్యలు మానసిక ఆరోగ్యం వ్యాధి లక్షణాలున్న వారు తప్పకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వివరించారు షుగర్ వ్యాధి పుట్టిన పిల్లల నుండి పెద్దల వరకు వస్తుందని మన యొక్క రక్షణ వ్యవస్థ దెబ్బతిని షుగర్ వ్యాధి వస్తుందని క్రోమ గ్రంధిలో బీటా కణాల దెబ్బ తినడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి కాదు కాబట్టి షుగర్ వ్యాధి వస్తుందని అందుకనే ఇన్సులిన్ ఎక్కించుకోవాలని చెప్పారు ఆహారంలో మార్పులు చేసుకోవాలని తెల్లగా ఉండే ఆహారము ఇడ్లీ, దోష అన్నం పదార్థాలు తినవద్దని వేరుశనగ పప్పులు ఎండు ఖర్జూరాలు జామకాయ బొప్పాయి కొర్రలు అరికలు సామల అన్నం 50% అన్నం 50% కూరలు తినాలని సాధ్యమైనంత వరకు ఉప్పు తగ్గించాలని అప్పుడే షుగర్ వ్యాధి అదుపులో ఉంటుందని వివరించారు ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యఅధికారి కృష్ణకుమారి డాక్టర్ చాంద్ పాషా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిద్ధ గౌడ్ మహేశ్వర చారి సూపర్వైజర్స్ హెల్త్ అసిస్టెంట్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు నిజాయితీ వైపు నిలవాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** న్యాయవాది వృత్తి చాలా పవిత్రమైనదనీ, న్యాయవాదులు అధర్మం వైపు కాకుండా ధర్మం వైపు నడవాలని, నేరస్తులకు అండగ కాకుండా నిజాయితీ వైపు నిలవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.డి.ఎం లా, కళాశాలలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అడ్వకేట్ వృత్తి చాలా పవిత్రమైనదనీ సమాజంలో తమ వృత్తిపై జనంలో నమ్మకం పెరగాలంటే అధర్మం వైపు కాకుండా ధర్మానికి ప్రతీకగా నిలవాలని ఆయన సూచించారు. ఏదేని తప్పు జరిగినపుడు బాధితులు కోర్టును ఆశ్రయిస్తారని,పూర్వాపరాలు విన్న న్యాయవాది నిజాయితీ కోసం పాటు.పడుతూ తప్పును తప్పుగా చెప్పాలని ఆయన వివరించారు. ముఖ్యంగా మహిళల భద్రత గూర్చి ఎస్పీ ప్రస్తావిస్తూ మహిళలు రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 6303923211 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు.అదేవిదంగా వేధింపుల రకాలు, షి టీం ను అప్రోచ్ అయ్యే విధానం ను, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. విద్యా ఆవశ్యకత గురించి తెలియజేసి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి, పొక్సో కేసుల నమోదు, శిక్షల గురించి వివరించారు. అనంతరం మొదటి సంవత్సరం,రెండో సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ విలువైన సమయాన్ని కేటాయించి విద్యార్థులలో నూతన ఉత్తేజం కల్పించిన ఎస్పీ గారికి కళాశాల యజమాన్యం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ, షీ టీం ఎస్సై, అంజద్, షీ టీం పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు, కృష్ణ శ్రీను,రమేష్, కళాశాల ప్రిన్సిపాల్, భాస్కర్, కళాశాల ప్రొఫెసర్లు, వెంకటసాయి ప్రసాద, విజయకుమార్, దర్గా స్వామి, కరుణాకర్, నర్మద, వినోద్ రావు, నిఖిల్ సాగర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు





**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం నుండి కొత్తకోట మరియు మదనాపురం ఆత్మకూరు అనుసంధానం చేస్తున్నటువంటి ఈ ప్రధాన రహదారి వాహనదారులకు మరియు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది మదనాపురం రైల్వే గేటు నుండి నెల్విడి స్టేజి వరకు రోడ్డు గుంతలతో చాల ఇబ్బందికరగా ఉన్నది దీనివల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెరుకు ట్రాక్టర్లు ఓవర్ లోడు వలన రోడ్లు గుంతలు ఏర్పడ్డాయి ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడుతున్నది తరచుగా ఈ ప్రదేశంలో ప్రజలు ఎక్కువగా యాక్సిడెంట్లకు గురవుతున్నారు. ఈ రోడ్డులో ఎక్కువ గా వాహనాలు తిరుగుతూ ఉంటాయి కాబట్టి ఈ రోడ్డు యొక్క మరమ్మత్తులను వెంటనే చేయించాలని అదేవిధంగా ఊక చెట్టు వాగుపై నిర్మాణం అవుతున్న బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ యాదవ్ ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారామ స్వామి ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రాము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ అకాడమీకి ఎంపికైన బాలికలకు, ప్రశంస పత్రాలు అందించిన ట్రైని కలెక్టర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 1న మాగనూరు తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ స్థాయి ఖేలో ఇండియా, స్కూల్ గేమ్స్, సీఎం కప్ సైక్లింగ్ పోటీలలో, పాల్గొన్న బాల బాలికలు డి. అఖిల, పి. శ్రావణి జడ్.పి.హెచ్.ఎస్ మాగనూరు బాలికలు సైకిలింగ్ అకాడమీకి ఎంపికయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు.కె.శృతి, ఎమ్. లావణ్య ప్రతిభ స్కూల్ మాగనూరు జాతీయస్థాయి సైకిల్ క్రీడాకారులు జి.త్రివేణి,ఎస్. సింధు, ఎం .పల్లవి మేరీ మెమోరియల్ గుడిబల్లూర్ భాను ప్రకాష్ వుడ్ వాట్ సైకిలింగ్ క్రీడాకారిణులను, అలాగే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొన్న మురుగేందర్, లింగమ్మ లను ట్రైనీ కలెక్టర్ గరీమా నరోళ్ళ, జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం క్రీడాకారులను శాలువా, మెడల్స్ ను, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు, ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ గరీమా నరోల్ల మాట్లాడుతూ... విశ్రాంత పిఈటి బి.గోపాలం రిటైర్మెంట్ తర్వాత కూడా క్రీడాకారులకు క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తూ, సొంత ఖర్చులతో రాష్ట్ర జాతీయస్థాయి క్రీడలకు పంపడం అభినందనీయమని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు, పై చదువుల కొరకు సర్టిఫికెట్స్ కాఫీ ఉపయోగపడతాయని, తల్లిదండ్రులు కూడా విద్యార్థులను క్రీడల వైపు మళ్ళించాలని ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల్లా తెలిపారు.ఈ కార్యక్రమంలో 25 మంది రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను ట్రైనీ కలెక్టర్ గరీమ నరోల్ల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ కుమార్, జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, మాజీ సర్పంచ్ రాజు ,ప్రిన్సిపల్ మహేశ్వరి, పీడీలు మధు,రేణుక ,సౌమ్య ,రాకేష్, తల్లిదండ్రులు వెంకటేష్ గౌడ్, డి. రాము, డి .ఓబయ్య,డి. ఆంజనేయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన రాచాల దేవాలయం



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని రాచాల లోని శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 4 రథసప్తమి మంగళవారం నుండి ఘనంగా ప్రారంభం కావడానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నాలుగున గణపతి పూజ ఆచార్యాది ఋత్విగహరణ, నవగ్రహారాధన, సర్వతోభద్ర మండల ఆరాధన, కలశ స్థాపన,ప్రధాన దేవత ఆవాహన, అగ్ని ప్రతిష్ట అగ్ని సంస్కారం, స్వామివారి కళ్యాణంతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు ఘనంగా కొనసాగుతాయి. రథోత్సవం, ఉద్దాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సందర్భంగా జాతర మైదానంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు, వృషభరాజముల బల ప్రదర్శన ( ఎద్దులతో బండలాగుడు కార్యక్రమం) నియోజకవర్గ వాలీబాల్ టోర్నమెంట్, ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారు. జాతరను చూడడానికి మండల పరిధిలోని గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. గోవింద నామస్మరణతో విలసిల్లే ఈ దేవాలయానికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. భక్తుల సౌకర్యం కోసం నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## పియు పరిధిలో బి ఫార్మసీ పరీక్షలు ప్రారంభం



**మహబూబ్ నగర్ పీయు మేజర్ న్యూస్ :** శనివారం పాలమూరు యూనివర్సిటీ పరిధిలో బిఫార్మసీ మూడో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీ ఫార్మసీ కాలేజీలో ఉన్న పరీక్ష కేంద్రాన్ని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, ఓఎస్డీ మధుసూదన్ రెడ్డిలు ఆకస్మిక తనిఖీ చేశారు. బార్కోడ్స్ పై వివరాలు సరిచూసుకోవాలని, పరీక్షల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అవరోధాలు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని, అక్కడున్న చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికాంత్ కు రిజిస్ట్రార్ చెన్నప్ప సూచించారు.

## నేడు జడ్చర్లకు ఎంపీ డీకే అరుణ రాక



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ ఎంపీ, భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ నేటి ఆదివారం జడ్చర్లకు విచ్చేస్తున్నట్టు జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్ తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు జడ్చర్ల అసెంబ్లీ బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంతో పాటు గంగాపూర్ శ్రీ చెన్నకేశ బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. జడ్చర్ల అసెంబ్లీ పరిదిలోని అన్ని మండలాల బూత్ అధ్యక్షులు, మండలాలఅధ్యక్షులుమండల పదాధికారులు, జడ్చర్ల అసెంబ్లీలోని జిల్లా, రాష్ట్ర నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## భారతీయ సంస్కృతి ఉత్సవ్‌లో అవార్డు అందుకున్న శివ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ జాతీయ యువ అవార్డు అందుకున్నారు. కర్ణాటక రాష్ట్రం కాలబురిగి జిల్లా సేడంలో జరుగుతున్న సంస్కృతి ఉత్సవం -7 పేరిట శ్రీ కొట్టల బసవేశ్వర భారతీయ శిక్షణ సమితి,భారత్ వికాస్ సంఘం,వికాస్ అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో 'యువ సమ్మేళనం' కార్యక్రమం లో భాగంగా శివ కుమార్ కు యువ అవార్డును అందజేశారు, శివ కుమార్ మాట్లాడుతు దేశహితం కోసం పనిచేస్తున్న వ్యక్తులకు, వివిధ సామాజిక సేవా రంగంలో విశిష్ట కృషి చేస్తున్న యువతకు దేశ వ్యాప్తంగా కొందరిని ఎంపిక చేసి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నారని తెలిపారు.ఈ అవార్డును ఆదర్శంగా తీసుకొని స్వామివివేకానందుడి ఆశయాలు నెరవేర్చేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని శివకుమార్ పేర్కొన్నారు, శివ కుమార్ కు జాతీయ యువ అవార్డును ,శ్రీ సిద్ధ వీర శివ చర్యులు పంచగ్రహ పీట దిగ్గం కలబుర్గి,ప్రమోద్ సెహగల్ రిటైర్డ్ మేజర్ జనరల్ ఢిల్లీ,వందేమాతరం ఫౌండేషన్ సెక్రటరీ మాధవ రెడ్డి,లీలా లక్ష్మా రెడ్డి గ్రీన్ రేవోల్యూషన్ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు.

# స్నేహా చికెన్ అబ్రకదబ్రా.....!

- శంకరసముద్రం కట్ట కింద భారీ అండర్ గ్రౌండ్ ట్యాంకు నిర్మాణం...
- అది ఉన్నది తెలియకుండా పైన భవనం నిర్మించి కంపెనీ మాయాజాలం...
- ఇరిగేషన్ నిబంధనల ప్రకారం ముందు తాగునీరు.. ఆ తర్వాత సాగునీరు.. తర్వాతనే కంపెనీలకు నీరివ్వాలి...
- కట్ట కింద  నిర్మాణానికి ఎవరు అనుమతిచ్చారు? బఫర్ జోన్ కంపెనీకి వర్తించదా?...
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్...







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా  నీటి దోపిడీ చేస్తున్న స్నేహ చికెన్ పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని జైల్లో పెట్టాలని  బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం కొత్తకోట మండలం కానాయపల్లి శంకరసముద్రం రిజర్వాయర్ దగ్గర స్నేహ చికెన్ పరిశ్రమ అక్రమంగా నీటిని తరలిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ స్నేహా కంపెనీ మాయాజాలం  అబ్రకదబ్రా మాదిరిగా ఉందని, శంకరసముద్రం కట్ట కింద భారీ అండర్ గ్రౌండ్ ట్యాంకు నిర్మాణం ఏర్పాటు చేసుకుని, అది ఉన్నది తెలియకుండా పైన భవనం నిర్మించడం చూస్తుంటే స్నేహ కంపెనీ అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. కంపెనీ బోర్లు వేసుకోవడానికి కట్ట కింద.. తూము దగ్గరే స్థలం దొరికిందా? బోర్ల ద్వారా తరలించాలనుకుంటే తూము దగ్గరే ఎందుకు.. అడ్డాకుల మండలంలో చెరువులే లేవా? అని ప్రశ్నించారు.2023 సెప్టెంబర్ లోనే నీటి తరలింపు గడువు పూర్తయినా.. ఇంకా రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున శంకరసముద్రం నుంచి అక్రమ తరలింపు చేస్తున్నారని, అనుమతులు ఉన్న సమయంలోనూ నీటిని నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు .ఇప్పటికే ప్రభుత్వ భూములు ఆక్రమించడం, అధికారులు, నాయకులకు విలాసవంతమైన విందులు అందించడం, కంపెనీ ద్వారా పెద్దమొత్తంలో వాతావరణ కాలుష్యం ఏర్పడటం వంటి ఎన్నో అక్రమాలు కంపెనీ చేస్తోందని  ఆ విలాసవంతమైన ప్రాంతంలో విందులకు ఆశపడి అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ లంచాలు పుచ్చుకుంటున్నారని ఆరోపించారు.ఇంత అడ్డగోలుగా వ్యవహరిస్తున్న కంపెనీపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు చర్యలకు ఉపక్రమించడం లేదని, ఇరిగేషన్ నిబంధనల ప్రకారం ముందు తాగునీరు.. ఆ తర్వాత సాగునీరు.. తర్వాతనే కంపెనీలకు నీరివ్వాలని, కానీ రైతులకు నీరివ్వకుండా ప్రభుత్వ  అనుమతులు లేకుండా కంపెనీ  నీరు తరలిస్తుంటే.. అండర్ గ్రౌండ్ ట్యాంకుల్లో స్టోర్ చేసుకుంటే చర్యలేవి అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కట్ట కింద ఇలాంటి నిర్మాణానికి ఎవరు అనుమతిచ్చారు? బఫర్ జోన్ కంపెనీకి వర్తించదా? ఒకవేళ అధికారులు కంపెనీకి సహకరించడం లేదంటే.. ఆ భవనాన్ని కూల్చి భవనం  కింద ఏముందో తేల్చాలని డిమాండ్ చేశారు. రైతులు మాత్రం తమ పంటలకు నీరందక ఒక్క పంట మాత్రమే శంకరసముద్రం కింద సాగు చేస్తున్న దుస్థితి నెలకొందని, ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకుని, అందరికీ చికెన్ అమ్ముకుంటూ వేల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న కంపెనీ యాజమాన్యం ఒకే కులం వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఫ్లెక్సీలు కట్టి, వారి కార్యక్రమాలు వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేస్తూ... జెండాలు మోస్తూ...నాయకులకు జిందాబాదులు కొడుతూ...ఓట్లు వేయించేది  పేదవర్గాల పిల్లలేనని, కానీ స్నేహ కంపెనీలో ఉద్యోగాలు మాత్రం ఒకే కులం వారికి ఇస్తూ... పేద వర్గాల వారికి ఇవ్వకుంటే ఏ నాయకుడు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.కంపెనీ అక్రమాల మీద పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్, ఢిల్లీ జాతీయ మానవ హక్కుల కమిషన్ కు వెళ్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, నాయకులు రాఘవేందర్, దేవర శివ, నక్క రాములు యాదవ్, మ్యాదరి రాజు, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పీ యూ అధ్యాపకుడికి స్టాక్ మార్కెట్ ప్రిడిక్టర్ అనే పరికరం పై మేధోసంపతి హక్కులు

- స్టాక్ మార్కెట్లో ఈ పరికరం ఎంతో కీలకమని అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ఎంబీఏ విభాగంలో గత దశాబ్ద కాలానికి పైగా అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ అర్జున్ కుమార్ మార్కెట్ ప్రిడిక్టర్ పై మేధోసంపతి హక్కులు సాధించారు. ఈ పరికరం రూపకల్పన అరుగురి బృందంలో డా అర్జున్ కుమార్ కీలక సభ్యులు.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డా చంద్రకిరణ్ మాట్లాడుతూ,డా అర్జున్‌ను అభినందిస్తూ ఈ పరికరం స్టాక్ మార్కెట్ ట్రెండ్‌లను విశ్లేషించడానికి మరియు అంచనా వేయడానికి రూపొందించబడిన కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత పరికరమని, ఆర్థిక వార్తలు, మార్కెట్ డేటా మరియు సోషల్ మీడియా సెంటిమెంట్‌తో సహా పెద్ద డేటాసెట్‌లను విశ్లేషించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పరికరం మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లు మరియు సహజ భాషా ప్రాసెసింగ్‌ను ఉపయోగిస్తుందని అన్నారు. డా అర్జున్ కుమార్ మార్కెట్ ప్రిడిక్టర్ గురుంచి వివరిస్తూ, ఈ మార్కెట్ ప్రిడిక్టర్ వినియోగదారులకు స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై అంచనాలను మరియు సిఫార్సులను అందిస్తుందని,ఈ పరికరం వివిధ మార్కెట్ మరియు ఆర్థిక సూచికలను విశ్లేసిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డా నాగం కుమార స్వామి ,డా నాగసుధ ,డా రవికుమార్, గాలేన్న ,డా చంద్రశేఖర్ ,సుదర్శన్ రెడ్డి ,డా రవీందర్ రెడ్డి ,డా జ్ఞానేశ్వర్ ,డా మధు ,డా జిమ్మి కార్టన్ ,డా వెంకట రాఘవేందర్ ,విద్యార్థులు పలువురు డా అర్జున్ కుమార్ ను అభినందించారు.

## రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు  వంశీకృష్ణ





**చారకొండ: మేజర్ న్యూస్ :** రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని రైత వేదికలో ఉద్యాన పట్టుపరిశ్రమశాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులకు 75 శాతం సబ్సీడితో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94 మంది రైతులకు స్పింకర్ల యూనిట్ పం పిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరై పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ  గత ప్రభుత్వం రైతుల సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్షానికి గురి చేసిందని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షలు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ కే దక్కిందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి బీటి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. ఫాం ఆయిల్, తదితర తోటల పెంపకంపై రైతులు దృష్టి సారించి సాగుచేస్తే ఆర్థికంగా బలోపేతం అవుతారని హార్టికల్చర్ ద్వారా తోటలకు సబ్సీడి ఉంటుందని అన్నారు. ప్రతి రైతుకు రైతుభరోసా అందిస్తామని అన్నారు. కల్వకుర్తి డివిజన్ మర్టికల్చర్ అధికారి మహేశ్వరి, ఏఈవో వంశీ, కార్యక్రమంలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జమ్మికింది. బాల్ రాంగౌడ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి అంజయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, పీఏసీఎస్ డైరక్టర్ జగన్ మోహన్, జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి జైపాల్, మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు రవి రాథోడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు  సత్తార్, సిరుసనగండ్ల మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి నాయకులు కేశముని శంకర్ గౌడ్, జేసీబీ వెంకటయ్యగౌడ్, గుండె శివ గౌడ్ , కల్లు సురేందర్ రెడ్డి, సహదేవ్, పసుల వెంకటరెడ్డి, గజ్జ కొండలయ్య గౌడ్, సుధాకర్ రెడ్డి, రమావత్ తిరుమలేష్ , సిద్ధార్థ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినం వేడుకలో రక్తదానం చేద్దాం

## - యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్



**రాజాపూర్,మేజర్‌న్యూస్:** జడ్చర్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతిసారి లాగానే ప్రజా నాయకులు, అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదానంతో 20 సంవత్సరాల నుండి ఎందరో తలసేమియా,రోడ్డు ప్రమాదాలు, చిన్నారుల పేషంట్స్‌కి ఇలాచాలా.మంది ప్రాణాలు కాపాడినట్టు తెలిపారు. ప్రతిసారి లాగానే ఈ సారి కూడా నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బారి సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జడ్చర్ల పట్టణంలోని కల్వకుర్తి రోడ్డులో ప్రేమ్ రంగా గార్డెన్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి



**మల్దకల్ మేజర్‌న్యూస్:** శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మల్దకల్ మండలం సింగల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి శనివారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ పేదల తిరుపతి మల్దకల్ తిమ్మప్ప స్వామి క్షేత్రం తిరుమల, తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి కన్నా మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిరుమల క్షేత్రంగా భావించి అనేకమంది. పేద ప్రజలతో పాటు ధనికులు కూడా మల్దకల్ తిమ్మప్ప స్వామిని దర్శించుకుంటారు. ప్రతి శనివారం, అమావాస్య, పౌర్ణమి రోజులలో ప్రత్యేక పూజలు ఉత్సవాలు జరుగుతాయి. ద్వైత, అద్వైత విశిష్ట ద్వైత సిద్ధాంతాలతో వీరాజిల్లే ఈ క్షేత్రం ఒక్కసారి దర్శిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ మార్కండేయ స్వామి జయంతి వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని శనివారం పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమరచింత పట్టణంలోని ప్రహ్లాద్ నగర్ లో వెలసిన భక్త మార్కండేయ ఆలయంలో భక్తులు స్వామికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయం నుంచి మార్కండేయ స్వామి పల్లకి సేవ శోభయాత్రను భాజా భజంత్రీలతో భజనలు చేస్తూ శివ స్వాములు పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. అనంతరం చేనేత పారిశ్రామికవేత్త మహంకాళి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాదం కావించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు దేవరకొండ లక్ష్మన్న, పారుపల్లి చింతన్న, పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహంకాల విష్ణు, ప్రభాకర్, శివ స్వాములు పారుపల్లి శ్రీనివాసులు, జన్ను పాండు, ఓం పల్లి నాగరాజు, విష్ణు, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పెల్ బీ పోటీలో ప్రతిభ కనబరిచిన బ్రిలియంట్ విద్యార్థులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బ్రిలియంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లోని దిల్ సుక్ నగర్ లో బ్రిలియంట్ సంస్థలోని 40 పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి స్పెల్ బి పోటీలు నిర్వహించగా కల్వకుర్తి బ్రిలియంట్ పాఠశాలకు చెందిన పరమేశ్వరికి ఉపన్యాసంలో ప్రథమ బహుమతి, రోల్ ప్లే లో రీనా చరిత మొదటి బహుమతి జూనియర్ విభాగంలో రోల్ ప్లే తనుశ్రీ కి మొదటి బహుమతి వ్యాసరచన పోటీల్లో తనుశ్రీకి తృతీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దివ్య రెడ్డి, అర్జున్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# జోగులాంబ వసంత పంచమి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

## - వేలాది మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నాం
## - వచ్చే సంవత్సరం నుండి అధికారుల పాత్ర కీలకంగా ఉండేటట్లు కృషి చేస్తాం
## - జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఏ ఒక్కరిని చందాలు అడగడం లేదు
## - జోగులాంబ సేవా సమితి అధ్యక్షుడు బండి శ్రీనివాసులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి మూడో తేదీన వసంత పంచమి సందర్భంగా జరగనున్న ఉత్సవాలపై స్థానిక హరిత హెూటల్ నందు జోగులాంబ సేవా సమితి అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ జోగులాంబ మాత వసంత పంచమి ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా జోగులాంబ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కన్నులపండుగ గా ఉత్సవాల నిర్వహిస్తున్నామని అందులో భాగంగా అమ్మవార్ల వేషధారణ, అలంపూర్ పట్టణంలోని మహిళా భక్తులు కలశాల లతో ఊరేగింపులో పాల్గొనే తదితర కార్యక్రమాల గురించి విపులంగా చర్చించారు అమ్మవారి ఉత్సవాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి దేవాలయాలకు సంబంధించిన అభివృద్ధి పనులు తో పాటు గా అలంపూర్ గ్రామానికి ఉపయోగపడే వివిధ అభివృద్ధి పనులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా తమ వంతు కృషి చేస్తామని జోగులాంబ సేవాసమితి ఉపాధ్యక్షులు బండారు బాబు హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం నిర్వహించే జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలపై బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు . 2006లో ప్రారంభమైన జోగులాంబ దేవి సేవ సమితి ఆధ్వర్యంలో అలంపూర్ కు చెందిన బోరింగ్ శ్రీను బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు అనంతరం ప్రతి సంవత్సరం బండి శ్రీనివాసులు మరియు బాబు గారు తన సొంత నిధులతో జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ప్రతి ఇంటి నుండి కలుషితం తీసుకువచ్చి అలంపూర్ పట్టణ కేంద్రంలోని ఆయా పురవీధుల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి గాంధీ విగ్రహం దగ్గర నుండి ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు . అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారు అలంపూర్ పుణ్యక్షేత్రంలో వెలిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలను ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు అమ్మవారి బ్రహ్మోత్సవాల ను వీక్షించడానికి తరలివస్తారని వచ్చే భక్తులకు జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు . వివిధ ప్రదేశాల నుండి వచ్చే భక్తులు అమ్మవారి దర్శనానికి చేసుకొని జోగులాంబ దేవి బాలబ్రమేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోజనాలను వీక్షించాలని వారి సందర్భంగా తెలిపారు . వచ్చే సంవత్సరం నుండి అమ్మవారి బ్రహ్మోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏర్పాటు అయ్యే విధంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను అందించే విధంగా రెవిన్యూ మున్సిపల్ జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామంలోని కొంతమంది పెద్దల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమంలో ముందుకు నడిపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని విలేకరుల సమావేశంలో గ్రామ పెద్దలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జోగులాంబ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, వెంకటరామిరెడ్డి, వాసవి సత్రం అధ్యక్షులు రమేష్ గుప్తా, వెంకటరామయ్య శెట్టి, వెంకటేశ్వర్లు, నాగార్జున రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, నాగ మల్లయ్య, సుంకన్న, నారాయణ, సుధాకర్, మాధవి శీను మాత, సంజీవ నాయుడు, కేకే సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత





**మల్దకల్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని అది శిలాక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (మల్దకల్ తిమ్మప్ప స్వామి) ఆలయంలో శనివారం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోరుబండి వీరన్న ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ, గద్వాల పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ అన్నదాత లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ, సద్ద లోని పల్లి గోపాల్, నరసింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలతో యువత పటిష్టంగా కావాలి : రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్తాల్ శంతన్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అచ్చంపేటశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్య సమితి సభ్యులు దుర్గం మల్లికార్జున మరియు అచ్చంపేట ఎస్సై. రమేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగానే పాలమూరు జిల్లా వ్యాప్తంగా లో కూడా ఈనెల 27 నుండి 31 వరకు ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు.ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశం యువకులను మానసికంగా మరియు శారీరకంగా దృఢపరచడం అన్నారు.అందుకే విద్యార్థులను మైదానాలకు మరల్చుతున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో యువకులు,విద్యార్థులు ముత్తు,మాదకద్రవ్యాలు, మొబైల్ ఫోన్స్ కి అలవాటు పడి గ్రౌండ్లకి దూరమై ఒంటరితనానికి అలవాటు పడుతూ విద్యార్థులు సమాజంలో కలివిడిగా ఉండలేక చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలెన్నో ఉన్నాయన్నారు.కాబట్టి వివేకానంద,సుభాష్ చంద్ర బోస్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు : మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నీటి ఎద్దడి నివారణక ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో పుర సిబ్బందితో రివ్యూ నిర్వహించారు, వేసవి కాలం సమీపిస్తున్నందున పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు, నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా ఎక్కడైనా పైపులు మరమ్మత్తులు ఉన్న వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు, నీటిని వృధా చేయకూడదని, నేటి నిల్వ చేసే ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని ఇంజనీరింగ్ విభాగమునకు తగు సూచనలు చేశారు, అదేవిధంగా ఆస్తి పన్ను, నీటి కులాయి పన్నులు 31 మార్చి 2025 తేదీ నాటికి 100% పూర్తిగా వసూలు చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు, పట్టణ పరిధిలో వ్యాపార సముదాయాలు అందరూ పురపాలక సంఘం నుండి %ణడూ% ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలన్నారు. పట్టణ పరిధిలో ఉన్న వీధి విక్రయదారులు అందరూ 50వేల లోన్ పొందుటకు పురపాలక సంఘం మెప్మా విభాగంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు, సిడిఎంఏ ఆదేశానుసారం పట్టణ పరిధిలో నూతనముగా 89 మహిళా గ్రూపులను ఏర్పాటు చేయాలని మెప్మా విభాగం కు ఆదేశించారు. 2025-26 సంవత్సరమునకు బడ్జెట్ తయారు చేయాలని, అకౌంట్స్ విభాగం కు సూచించారు, అదేవిధంగా పట్టణ పరిధిలో లేఅవుట్ రెగ్యులేషన్స్ స్కీం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులలో %వా%1 మరియు %వా%2 ప్రాసెస్ పూర్తయిందని, పట్టణ ప్రజలందరూ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి ప్రోసిడింగ్ పొందాలని పేర్కొన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలను కోరారు. సమావేశంలో పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి జోగులాంబ ఆలయం నుండి ఆహ్వానం



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపురం జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఈ నెల మూడో తేదీన జరిగే వసంత పంచమి వేడుకలకు అదే విధంగా 26వ తేదీన జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానిస్తూ శనివారం ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ఈవో పురంధర కుమార్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ ఆలయ ధర్మకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా వారికి దేవస్థానం తరపున ప్రసాదాలు శేష వస్త్రాలు ఆహ్వాన పత్రికను అందజేశారు కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమయాభవాలనుకూలంగా రాలేకపోయినప్పటికీ ప్రశాంతంగా కుటుంబంగా మరో మారు తప్పకుండా హాజరవుతారని అమ్మవారి ఆశీస్సులు పొందుతారని అదేవిధంగా పుర ప్రజల ఆశీస్సులు కూడా తీసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు పులేందర్ సరస్వతి విశ్వనాథ్ కురువ గోపాల్ వెంకటేశ్వర్లు చంద్రశేఖర్ రెడ్డి రవి అడ్డాకుల రాము అర్చక ఉద్యోగ సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మరికల్ గ్రామానికి చెందిన కటిక నాగేష్(34)అనే వ్యక్తిని కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.వివరాల్లోకెళ్తే మరికల్ గ్రామానికి చెందిన కటిక నాగేష్ వృత్తి వ్యవసాయం,తన అన్న చెన్నాజీ(36)వృత్తి వ్యవసాయం,ఇద్దరు అన్నదమ్ములు ఉమ్మడి కుటుంబంలో ఉంటున్నారు.గత నెల30వ తేదీన,కుటుంబ విషయమై అన్నదమ్ములకు ఇరువురికి చిన్నపాటి గొడవ పడినట్లు,అందుకు మనస్థాపానికి గురైన,నగేష్ పొలం దగ్గర ఉన్న క్రిమిసంహారక మందును త్రాగి భార్య లక్ష్మీబాయికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా,నాగేష్ ను108 అంబులెన్స్ లో మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లగా,ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించినట్లు నాగేష్ భార్య లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,విచారణ చేపడతామని ఎస్.ఐ విక్రమ్ తెలిపారు.

## కేసు నమోదు

**అలంపూర్ మేజర్ న్యూస్ :** 01-02-2025 న పిర్యాధీ చెన్నమ శెట్టి రెడ్డయ్య %తీ /శీ% కడప ఇచ్చిన ఫిర్యాధు ఏమనగా ఈ రోజు ఉదయం అందజా 0330 గంటల సమయములో %జ+=% ట్రావెల్స్ బస్ న%శీ ాూ04ఖూ%3562 గల దాని ముందు %చీఎ%-44 హైదరాబాద్ నుండి కర్నూల్ వెళ్ళు రోడ్డు పై డూన్ ధాబ దగ్గర ముందుగా వెళుతున్న లారీ %అశీ ాూ39 ఖఔ%9882 గల దాని డ్రైవరు తిరూపాలు %తీ /శీ% అనంతపూర్ జిల్లా ఎలాంటి జాగ్రత్తలు లేకుండా అకస్మాత్తుగా, అజాగ్రత్తగా ఇండికేటర్ వేయకుండా యు టర్న్ చేయగా వెనకాలే ఉన సిజిఆర్ ట్రావెల్స్ బస్ తగిలింది అదే సమయములో %జ+=% ట్రావెల్స్ బస్ వెనకాలే వస్తున్న కావేరీ ట్రావెల్స్ బస్ %అశీ ాూ06 దీ% 7369 గలది ఇట్టి %జ+=% ట్రావెల్స్ బస్ ను డీ కొత్తగా బస్ డ్రైవరు లు బాబా సాహెబ్ మరియు చంద్రశేకర్ లకు మరియు ప్రయాణికులు 12 మందికి రక్త గాయాలు అయినవి రెండు బస్ లు డామేజ్ అయినవి ఇట్టి లారీ డ్రైవరు పై చట్ట రీత్యా చర్య గురించి చర్య గురించి అని ఇచ్చిన దరకాస్తూ పై ఉండవెల్లిఎస్సై, కేసు నమోదుచేసి దర్యాప్తు చేయదమైనది.

# ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తులు ఆన్లైన్ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

## - వినియోగదారునికి శాపం- గృహ జ్యోతి పథకం వర్తించక వినియోగదారుని అవస్థలు





**రేవల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాలలో భాగంగా ఉన్న గృహజ్యోతి పథకం కోసం ప్రజా పాలన"లో తీసుకున్న దరఖాస్తులు ఆన్లైన్ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల గృహ విద్యుత్ వినియోగదారునికి శాపంగా మారింది, గృహ జ్యోతి పథకం వర్తించక మండల పరిధిలో ఉన్న వినియోగదారులు అవస్థలుపడుతున్నారు. ఈ పథకం లో ముఖ్యంగా ఆయా గ్రామాలలో ఉన్న గృహ విద్యుత్ వినియోగదారులు నెలకు 200 యూనిట్ ల లోపు విద్యుత్ వినియోగించు కుంటే వారు ఎలాంటి డబ్బులు చెల్లించకుండా జీరో బిల్ ఇవ్వవలిసి ఉంటుంది. కానీ అధికారులు ప్రజాపాలన కార్యక్రమం లో తీసుకున్న లబ్ధిదారులు వివరాలు సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల చాలా మంది లబ్ధిదారులు 200 యూనిట్ లకు తక్కువ విద్యుత్ వినోయోగించుకున్న వారికి గృహజ్యోతి పథకం వర్తించక విద్యుత్ బిల్లు కట్టావాలిసి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గృహజ్యోతి పథకం అమలు పై విద్యుత్ ఎ ఇ శ్రీశైలం ను సంప్రదించగా, అయన మాట్లాడుతూ ప్రజాపాలన లో నమోదు మండలంలో మొత్తం 3514 మంది వినియోగదారులు గృహజ్యోతి పథకానికి నమోదు చేసుకోగ వారిలో 2547 మంది మాత్రమే ఈ పథకంలో రికార్డ్ కావడం జరిగిందని, మిగతా వారు సుమారు 970 మంది వినియోగదరుల వివరాలు గృహజ్యోతి పథకంలో లేనందున వారికి విద్యుత్ బిల్లులు వస్తున్నాయి అన్నారు. లబ్ధిదారులు ఈ పథకం లో చేర్చడానికి తమకు గాని, తమ విద్యుత్ శాఖ కు ఎలాంటి అవకాశాలు లేవని,ఇబ్బందులు ఉన్న లబ్ధిదారులను చేర్చుటకు ప్రతి మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఒక విభాగన్ని ఏర్పాటు ఉన్నత అధికారులు చేసారని, వారు అక్కడికి వెళ్లి తగిన ధ్రువపత్రాలు అక్కడ ఇచ్చి గృహజ్యోతి పథకంలో వారిని చేర్చే విధంగా చేసుకోవాలి అని చెప్పారు.అలాగే పై అధికారుల ఆదేశాల మేరకు గృహ జ్యోతి పథకం లో లేని వారు విద్యుత్ బిల్లు తప్పనిసరిగా కట్టాలి, లేనియెడల వారి విద్యుత్ కనెక్షన్ తొలగించడం జరుగుతుందన్నారు. రేవల్లి మండల ఎంపీడీఓ నర్సింహా రెడ్డి అడుగగా ప్రజాపాలన సమయంలో ఇచ్చిన అప్లికేషన్ అన్ని ఆన్లైన్ లో రికార్డ్ చేశామని, కానీ అందులో ఉన్న కొన్ని మార్పులను సరిచేయడానికి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఒక సెల్ ఏర్పాటు చేసినమన్నారు. తప్పులు ఉన్న ప్రజలు తమ అప్లికేషన్‌లలో మార్పు చేర్పు లకు అక్కడికి వచ్చి సంబంధిత సరిఅయిన పత్రాలు సమర్పించి వాటిని మార్చుకోవచ్చు అన్నారు.గృహజ్యోతి పథకం అమలు కానీ వారు ప్రజాపాలన ఆన్లైన్ అప్లికేషన్ తో పాటు సంబంధిత నివాస గృహనికి చెందిన విద్యుత్ బిల్లు తో ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చి మార్పులు చేసుకోవచ్చున్నారు. అలాగే ఒక రేషన్ కార్డు ను ఒక నివాస గృహ విద్యుత్ వినియోగదరుడు మాత్రమే వినియోగించు కోవచ్చు, పలు చోట్ల వినియోగించుకునే అవకాశం లేదన్నారు. అలాగే కొంతమంది లబ్ధిదారులు ప్రజాపాలన సమయంలో తెలియక కొన్ని తప్పులు రాసారని,అప్పుడు వాటిని అలాగే పొందుపరిచారాని, తమ వద్ద వాటి మార్పుచేర్పులకు సంబంధించిన ఎడిట్ చేసే కీ(సౌకర్యం) లేదని,రాష్ట్రము లో కూడా ఎక్కడ లేదని, ఈ విషయమై ఉన్నత అధికారులను సంప్రదించగా త్వరలోనే వాటిని సరిచేశే అవకాశాలు కల్పిస్తామన్నారని అప్పుడు వాటిని సరిచేస్తామని ఎంపీడీఓ చెప్పారు. నాగపూర్ గ్రామానికి చెందిన రఘుమా రెడ్డి అనే వినియోగదరుడు ప్రజాపాలన ఆన్లైన్ దరఖాస్తు లో గృహజ్యోతి లి సంబంధించిన తప్పు వల్ల తమకు 200 యూనిట్ ల లోపు విద్యుత్ వాడుకున్న కూడా ఉచిత విద్యుత్ అవకాశం లేకుండా విద్యుత్ బిల్లు వస్తుంది అని దానిని సరిచేయడం కోసం మూడు నెలల నుంచి రేవల్లి ఎంపీడీఓ కార్యాలయానికి పలుమార్లు వచ్చి అధికారులను సంప్రదించగా, వారు ఆన్లైన్ లో ఎడిట్ ఆప్షన్ రావడం లేదని, అది వస్తేనే కొత్త నొమ్బెర్ అప్లై చేయడానికి వస్తుందని చెపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంకలపల్లి గ్రామానికి చెందిన రాము కూడా ప్రజాపాలన దరఖాస్తు లో జరిగిన పొరపాట్ల వల్ల తనకు రావలిసిన లబ్ధిలు రాకపోవడం తో గత కొన్నిరోజుల నుండి ఎంపీడీఓ కార్యాలయనికి వేళ్లి సంప్రదించాగా,గృహజ్యోతి పథకానికి తమ రేషన్ కార్డు నాట్ అప్లికేబుల్ అని వస్తుంది చెప్పుతున్నారు. తన సమస్య తీర్చడానికి అధికారులు ఎవరు స్పందిస్తలేరు అని తన సమస్య ను వెళ్ళిబుచ్చారు. ఈ గృహజ్యోతి పథకంలో గృహ ఉచిత విద్యుత్ అవకాశం అమలులో ఎంపీడీఓ కార్యాలయం అసమర్ధత కనిపిస్తుందని లబ్ధిదారులు ఆవేదనా వ్యక్తం చేయడం కోసమేరుపు.

# రైతు భరోసా లేక ఇబ్బందులు పడుతున్న తెలంగాణ రైతాంగం

## - తెలంగాణ ఉద్యమ నాయకుడు రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రైతులకు గిట్టుబాటు ధరలు లేక రైతు భరోసా లేక అన్నమో రామచంద్రా అని అలమటించే పోతున్నారు. అని కాంగ్రెస్ పార్టీ గతం లో ఇచ్చిన హామీలను ముఖ్యంగా తెలంగాణ రైతులు రైతు భరోసా లేక ఇబ్బందులు పడుతున్నారని రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాలో జమ అయ్యేలా చూడాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వన్ని రామలింగం డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులు వెంటనే వస్తాయి అని రాష్ట్ర రైతాంగం కళ్ళల్లో ఒత్తులేకేసుకొని కుసున్నారు అని ఎలక్షన్ కోడ్ వస్తుందని మళ్లీ వాటిని నిలుపుదల చేస్తే తెలంగాణ ప్రాంతాల్లో రైతుల యొక్క విశ్వరూపం ఓటు ద్వారా చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు బూటకపు హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టే విధంగా ప్రజలు తీగబడే రోజులు చాలా దగ్గర్లోనే ఉన్నాయ్ అని ఆయన అన్నారు అబద్ధాలపు ముఖ్యమంత్రిగా గిన్నిస్ బుక్ రికార్డు లో నీ పేరు ఎక్కడం ఖాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎకరాకు 15000 ఇస్తానని ఇప్పుడు మాట మార్చి 12000 ఇస్తా అనడం ఎంతవరకు కరెక్ట్ అని రేపు రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లో ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఉన్నాయని ఎలక్షన్ కోడ్ పేరుతో రైతులను మభ్య పెడితే మీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రామలింగం అన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్



**మహబూబ్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలి, మావోయిస్టులను వేటాడేందుకు రాజ్యాంగం సహా ఏ చట్టం అనుమతిస్తుందో కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి, మావోయిస్టుల హక్కులు కూడా మానవ హక్కులే, మావోయిస్టుల పేరుతో ఆదివాసీలపై గిరిజనులపై హత్యాకాండను సుప్రీంకోర్టు ధర్మాసనం సుమోటో కేసుగా స్వీకరించి దండకారణ్యంలో నెత్తుటేరులు పారిస్తున్న కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ డిమాండ్ చేస్తున్నట్లు శనివారం ప్రకటనలు పేర్కొన్నారు. ఆదివాసీలను, గిరిజన బిడ్డలను పొట్టన పెట్టుకుంటున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు ఉగ్రవాదులు కాదని, దేశద్రోహులు అంతకన్నా కాదని పేర్కొన్నారు. దేశంలోని పేదలకు నాయకత్వం వహిస్తున్న ఒక సిద్ధాంత నిబద్ధత కలిగిన పార్టీ మావోయిస్టు పార్టీ అని అన్నారు. దేశ సంపదను ప్రజలందరికీ పంచాలని మహోన్నతమైన ఆశయంతో వారు ఆయుధాలు చేతబట్టి పోరాడుతున్నారని, ఆ పరిస్థితిని పాలకులే సృష్టించారని తెలిపారు. అభివృద్ధి పేరుతో పాలకులు దేశ సంపదను విచ్చలవిడిగా దోచుకుంటున్నారని, ప్రశ్నించిన వారిని చంపుకుంటూ పోతున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే దండకారణ్యంలోని ఆదివాసీ గిరిజన బిడ్డలను ప్రతినిత్యం ప్రభుత్వం పొట్టన పెట్టుకుంటుందని విమర్శించారు. ఆదివాసుల పై హత్యాకాండను సుప్రీంకోర్టు ధర్మాసనం సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టి హోం మంత్రిని శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ శాంతి స్థాపన సంఘాలు కూడా భారతదేశంలోని దండకారణ్యంలో జరుగుతున్న ప్రభుత్వ మారణకాండపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. వనరుల దోపిడీ కోసం కార్పొరేటర్ల ధన దాహం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ మారణకాండకు ఒడిగడుతున్నదని ఆక్షేపించారు. అడవిలో జంతువులను వేటాడినట్టుగా మనుషులను వేటాడడం చూస్తే పాలకుల క్రూరత్వం అవగతం అవుతుందని. దేశ ప్రజలందరూ గమనించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. పాలకుల దోపిడీ విధానాలపై గొంతెత్తి ప్రశ్నించిన అన్ని వర్గాల ప్రజలను మావోయిస్టుల తరహాలోనే వెంటాడి వేటాడి అంతమొందించే అవకాశం లేకపోలేదని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వ దారుణ మారణకాండపై భారతీయ సమాజం మౌనం వీడి గొంతెత్తి నినదించాల్సిన సందర్భం వచ్చిందని పిలుపునిచ్చారు.

## రైతుల ఆదాయం కోసం పిఎం కేయూఎస్‌యూఎం : విద్యుత్‌శాఖ ఎస్ ఈ పీవీ రమేష్

**పాలమూరు మేజర్ న్యూస్ :** రైతులు ఆదాయం పొందేందుకుగాను పిఎం -కెయూ ఎస్యుఎం పథకం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని విద్యుత్ శాఖ ఎస్ ఈ పీవీ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు, అర్హత గల లబ్ధిదారులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. బంజరు భూమి, సాగు భూమి ఉన్న రైతుల పొలాల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయం అందించడమే లక్ష్యంగా ఈ పథకం రూపొందించబడిందని పేర్కొన్నారు. 33/11 కె.వి సబ్ స్టేషన్ కు ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న భూముల్లో 4 వేల మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉందని ప్రకటనలో తెలిపారు. రైతుల పొలాల్లో ఉత్పత్తి చేసిన విద్యుత్తును తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ సంస్థ నిర్ణయించిన టారిఫ్ ప్రకారం కొనుగోలు చేస్తాయని ప్రకటనలో పేర్కొన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రకటనలో తెలిపారు.

# సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్ :** సిఐటియు ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సి పల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సిఐటియు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్న, అధ్యక్షులు గోనెల రాములు ,ప్లంబర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముక్తార్ ఖాన్ ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కాపు గే రి యాదయ్య, ఎర్ర వెంకటయ్య, కేశవులు, టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు నాయక్ పాల్గొన్నారు.

# పేదల వ్యతిరేక బడ్జెట్ :
# సిపిఎం జిల్లా కార్యదర్శి - ఎ. రాములు



**పాలమూరు మేజర్న్యూస్:** కేంద్రఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 50.65 లక్షల కోట్ల భారీ బడ్జెట్ పూర్తిగా పేదల వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలతో బడ్జెట్ ప్రవేశపెట్టారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు ఒక ప్రకటనలో విమర్శించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు 1,71,437 కోట్లు, గ్రామీణ అభివృద్ధికి 2,66,817 , రక్షణ రంగానికి 4,91,732 కోట్లు, హోం శాఖకు 2,33,211 కోట్లు భారీగా పెట్టి విద్యారంగానికి 1,28,650 కోట్లు, ఆరోగ్య రంగానికి 98, 311 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారని విమర్శించారు.సామాజిక సంక్షేమానికి 60, 052 కోట్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల కోటానుకోట్ల మంది గ్రామీణ వ్యవసాయ కూలీలకు, సామాజికంగా వెనుకబడిన తరగతులను విస్మరించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి, ఈ బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టు లాగా నిధులు కేటాయించి కేంద్రమే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని, జిల్లాకు సాంక్షన్ అయిన నవోదయ విద్యాలయానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్, బడ్జెట్ సవరణ చేయాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కేంద్ర బడ్జెట్లో నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపింది. ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ:50,65,345 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి పట్ల బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు ఆయన అన్నారు అలాగే మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్ కమ్ ట్యాక్స్ లిమిట్స్ ని 15 లక్షలకు పెంచాల్సి ఉండిందని నాగర్ కర్నూల్ ప్రజలకు చిరకాల కోరిక అయిన గద్వాల మాచర్ల రైల్వే నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం దారుణమనిఆయన అన్నారు ఇప్పటికైనా తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు మరియు మహబూబ్ నగర్ జిల్లా ఎంపీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ బాలుర,బాలికల కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ప్రారంభించిన జలంధర్ రెడ్డి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి మల్లేష్, ఇతర సీనియర్ నాయకులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కర్ణకంటి వెంకటయ్య, బిట్టు మహేష్, మక్కపల్లి యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ ఒక్కో కుటుంబానికి 5వేల చొప్పున 15 వేల రూపాయలను శనివారం హైదరాబాదులోని తన కార్యాలయంలో బాధితులకు అందజేశారు. బాధితుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిలి ఆనంద్, సిద్దగోని రమేష్ గౌడ్, పూరి రమేష్, కోమ్ము నాగయ్య, దారమోని గణేష్, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## వేధింపులు ఉన్న చోట షీ టీం ఉంటుంది : షీటీం జిల్లా ఇంచార్జి విజయ లక్ష్మి




**నాగర్ కర్నూల్ :** మండలం కుమ్మెర గ్రామంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం గురించి శనివారం అవగాహన సదస్సు.నిర్వహించారు. ఈ మధ్య కాలంలో ఇంటి దగ్గర ఉంటున్న ఒంటరి మహిళల పై అగా అఘాయిత్యాలుజరుగుతున్నాయి. విద్యార్థులు ఇన్స్టాగ్రాం పరిచయలు ఆకర్షణకు గురై మోసపోతున్నారు, విద్యార్థులు చదువులపై శ్రద్ధ పెట్టాలి.. ఆకతాయిలు వేదింపులకు గురిచేస్తున్నారు. విద్యార్థినులు ,మహిళలలు వేధింపులకు గురైతే దైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేయాలనీ విజయ లక్ష్మి అన్నారు, మహిళల ను విద్యార్థిలను ఏవరు వేధింపులకు గురిచేసిన వారి ఆట కట్టించి ఫిర్యాదులు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము, తెలియని వ్యక్తుల నుండి వీడియో కాల్స్ ద్వారా ఇరకాటంలో పడుతున్నారు జాగ్రత్తగా ఉండాలని, ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుంది అని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని జిల్లా షీ టీం ఇంచార్జి విజయ లక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం మెంబెర్ వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దనుంజయ, ఉపాధ్యాఇని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు పెద్దొడ్డిలో చేతిరాళ్ళ పోటీలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్దొడ్డి గ్రామంలో ఆదివారం ఉదయం 10:30 కు మహాశివరాత్రి సందర్భంగా మండల స్థాయి సందేరాళ్ళ పోటీలు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి చేతిరాళ్ళ పోటీలలో పాల్గొన్న వాళ్లు ఈ నెంబర్ కు9666328209 సంప్రదించగలరు.

# ఫిబ్రవరి 4 న సవరమ్మ అవ్వ బ్రహ్మోత్సవాలు





**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అడవి రావుల చెరువు గ్రామంలో ఫిబ్రవరి 4వ తేదీన సవరమ్మ అవ్వ దేవర సందర్భంగా అడవి రావుల చెరువు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారని మాజీ సర్పంచ్ పద్మ, కర్రెన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సవరమ్మ అవ్వ దేవర ఫిబ్రవరి 4న రాత్రి నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. గ్రామంలో మూడు సంవత్సరాలకి ఒక్కసారి వచ్చే సవరమ్మ అవ్వ దేవర, కావడంతో ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా ఘనంగా ప్రతి ఇంట్లో ఆడపడుచు, పిల్ల పాపలతో సంతోషంగా పండుగలాగా జరుపుకుంటారని మాజీ సర్పంచ్ పద్మకర్రన్న తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెద్ద ఊరట
## కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో ఆదాయపు పన్ను విషయంలో స్లాబ్ రేట్లు తగ్గిస్తూ మధ్యతరగతి జనానికి మరియు ఉద్యోగులకు 12 లక్షల వరకు నో టాక్స్ రిలీఫ్ ను అందించడం హర్షదాయకం అంటూ రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనులందరూ ఆశిస్తున్న విధంగా ఊహిస్తున్న విధంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయపన్ను స్లాబుల రేట్లను తగ్గించడం వల్ల అటు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సంవత్సర ఆదాయం 12 లక్షల వరకు ఉన్నవారికి చాలావరకు మొత్తం పైన జీరో టాక్స్ ప్రవేశపెట్టడం వల్ల పెద్ద ఊరట లభించినట్లు అయిందన్నారు. దీనివల్ల ఆదాయపు పన్ను విషయములో గత ఐదారు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మధ్యతరగతి ఉద్యోగుల ఆశయాలు ఆశయాలు ఆశలు కలలు నిజమైనట్టయింది. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ మధ్య తరగతి మహాజనని దినానికి మాత్రమే కాకుండా భారతీయులందరికీ దాని ద్వారా వినియోగ సంస్కృతి కలిగి వ్యాపార వర్గాలందరికి కూడా లాభం అయ్యే అవకాశం రెట్టింపయ్యింది. తద్వారా నరేంద్ర మోడీ అంతిమ లక్ష్యమైన వికసిత్త భారత్ వైపుగా మరో పెద్ద అడుగు వేసిన టైం అయ్యిందన్నారు.

## పేదలు,మధ్యతరగతి ఈ బడ్జెట్ లక్ష్మి కటాక్షం
## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పార్లమెంట్ లో శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద,మధ్యతరగతి ప్రజలకు లక్ష్మి కటాక్షం గా ఉందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అభినందించారు. మధ్యతరగతి ఉద్యోగులకు, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ద్వారా పెద్ద ఊరట లభించిందన్నారు. ఆదాయపు పన్ను విషయంలో స్లాబ్ రేట్లు తగ్గిస్తూ మధ్యతరగతి జనానికి, ఉద్యోగులకు 12 లక్షల వరకు నో టాక్స్ రిలీఫ్ ను అందించడం శుభపరిణామం అన్నారు. దీనివల్ల ఆదాయపు పన్ను విషయములో గత ఐదారు సంవత్సరాలుగాఎదురుచూస్తున్న మధ్యతరగతి ఉద్యోగు ల ఆశలు నిజం చేశారని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ భారత అభివృద్ధికి విజన్ తో కూడుకున్న బడ్జెట్ అన్నారు.ఈ విజన్ తో కేంద్ర ప్రభుత్వ విజన్ 2047 పూర్తికి బాటలు వేస్తుంది అన్నారు.దేశ హితం,ప్రజా హితం కోసం మంత్రి సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు కిషన్ క్రెడిట్ పెంపు హర్షణీయం బీజేవైఎం స్టేట్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇన్కమ్ టాక్స్ స్లాబ్ 12 లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరమని బీజేవైఎం స్టేట్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ శనివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మధ్యతరగతి ఉద్యోగులకు అన్ని రంగాల వారికి అంకులమైన బడ్జెట్ అని ఆయన అన్నారు. వికసిత భారత్ బడ్జెట్ 2025-26 యే లక్ష్యంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్ జనరంజకమైన బడ్జెట్... బీజేపీ మండల అధ్యక్షుడు ఎం.వేణుగోపాల్



**మరికల్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే వేసే విధంగా ఉందని మరికల్ మండల బిజెపి అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ అన్నారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు, మహిళలకు నూతన పథకాలు, మధ్యతరగతి వారికి ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కిషన్ క్రెడిట్ కార్డు ద్వారా మూడు నుంచి ఐదు లక్షల వరకు రుణం పెంపు పెంపుతో 7.7 కోట్ల రైతులకు లబ్ధి చేకూరుస్తుంది అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండడానికి ఈ బడ్జెట్ నిదర్శనం అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్, వెంకటేష్, రాజేష్, నిఖిల్, నరేష్, మహేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## 1104 యూనియన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ ఉద్యోగుల 1104 యూనియన్ 2025 ఏడాది డైరీ, క్యాలెండర్ లను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, షబ్బీర్ అహ్మద్,యూనియన్ నాయకులకు కలిసి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు జి స్వామి, పాండు,యాదయ్య గౌడ విజయ్ కుమార్,రామరాజు తిరుమలేష్ పాల్గొన్నారు.

## రెయిన్బో వెంచర్లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని వెంటనే అరెస్టు చేయాలి

### - భారతీయ జనతా పార్టీ మండల శాఖ మిడ్జిల్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలోని రెయిన్బో వెంచర్లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మిడ్జిల్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. 2008 లో గ్రామపంచాయతీ లే అవుట్ చేసి ప్లాట్ లు చేసి అమ్ముకున్నారు . మళ్ళీ వ్యవసాయ పొలం చేసి గా ఈ మధ్య నే అక్రమ రిజిస్ట్రేషన్లు చేయడం జరిగింది . గ్రామ పంచాయతీ చెందాల్సిన 10 శాతం భూమి ఇవ్వకుండా వెంచర్ చేసి ముసపూరిత రియల్ దందా నడుపుతున్నారు . గ్రామపంచాయతికి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రోజులు గడుపుతున్నారు వెంటనే వీరిని అరెస్ట్ చేసి ప్లాట్ లు కొన్నవారికి ,గ్రామ పంచాయతి కి చెందాల్సిన భూమిని క్రీడా ప్రాంగణానికి ఇవ్వాల్సిందిగా అని బి జె పి నాయకులు యన్ రాజేశ్వర్ అన్నారు .ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వ్యాపార సంఘ సభ్యులు ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగాలి..

### - మారకద్రవ్యాలతో నిర్వీర్యమవుతున్న యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది..

### - తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగాలి...



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని, మీరు అనుకున్న లక్ష్యాలను సాధించానుకుంటే నిబద్ధత కఠోర సాధన చేయాల్సి వుంటుంది. ముఖ్యంగా ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారా మీ కలలను సాధించుకోవచ్చని, యువత తమ సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్న ఉద్యోగాలను సాధించగలరని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) వనపర్తి యందు సైబర్ సెక్యూరిటీ మరియు షీ- టీం అవేర్నెస్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎస్పీ గిరిధర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యక్షంగా విద్యార్థుల దగ్గరికి వెళ్లి వారి యొక్క లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఏం చేయాలనుకుంటున్నామో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల యొక్క కుటుంబ, ఆర్థిక ,స్థితిగతులను అవగాహన చేసుకోవాలన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా మద్యం సేవించి గాని హెల్మెట్ లేకుండా గాని అతివేగంతోను, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయవద్దన్నారు. మహిళా భద్రతకు పోలీస్ శాఖ తరపున ఎల్లవేళలా భద్రత కల్పించడానికి షీ -టీం వాట్సాప్ గ్రూప్ నెంబర్ 6303923211 నెంబర్ కు సంప్రదించాలని, బాధితుల వివరాలను చాలా గోప్యంగా ఉంచుతామని ఎస్పీ గారు తెలియజేశారు.మారకద్రవ్యాలు, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతున్నదని, దీనివల్ల దేశ అభివృద్ధి, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి సేవించే స్థాయికి గంజాయి విక్రయాలు పెరిగాయని అందువల్ల క్షేత్రస్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తామని అన్నారు. ఆధునిక కాలంలో వస్తున్న సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకు సాగుతుండగా మరికొందరు లక్ష్యం లేకుండా సరదాలు, సెల్ఫోన్లకు, మద్యానికి, డ్రగ్స్కు అలవాటై తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు. పాఠశాల , కళాశాల స్థాయిలోనే కొందరు విద్యార్థులు పెడదోవ పడుతుండగా , వయసుతో సంబంధం లేకుండా కొత్తదనపు అనుభూతి కోసం చెడు అలవాట్ల వైపు దారి మరలుతున్నారు. యువత అనవసరంగా చెడు అలవాట్లకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. యువత కి విద్య, ఉద్యోగ ఉపాధిలో పోలీసులు ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుంది అన్నారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు బానిస కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ, క్రిష్ణ , షీటీం ఎస్సై, అంజద్. కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్, మరియు లెక్చరర్స్ దాంసింగ్, వెంకట స్వామి, యాదగిరి గౌడ్, రామకృష్ణ మూర్తి, సునీత భాయ్, మల్లికార్జున్, రాఘవేంద్ర, రంజిత్, స్వప్న,నాగలక్ష్మి, వెంకట స్వామి మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక మొత్తంలో హాజరయ్యారు.

## కేంద్ర బడ్జెట్ సగటు జీవి ఆశలన్నింటిని నీరుగార్చింది

### - వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్



**నారాయణపేట టౌన్ మేజర్న్యూస్:** కేంద్ర ప్రభుత్వం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి కొత్త బడ్జెట్ పార్లమెంట్లో శనివారం ప్రవేశ పెట్టిన కొత్త బడ్జెట్లో సగటు జీవికి ఊరట కల్పించే చర్యలకు పూనుకుంటుందన్న ఆశలన్నింటిని నీరుగార్చిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ ఆరోపించారు. దేశీయ ఉత్పత్తి డిమాండును ఉద్దీపింప చేయడంలోను ఆహార వస్తువుల ధరలు అందరికీ అందుబాటులో ఉండేలా అదుపులో పెట్టడంలోనూ అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థలను పారిశ్రామిక రంగా నికి ప్రోత్సకాలను అందించడంలోను మరి ముఖ్యంగా అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న మరో కీలకరంగం అయిన "రియల్ ఎస్టేట్" రంగం కొద్దికాలంగా స్తబ్దత ఆవరించి ఉండడంతో రియల్టీ రంగానికి కూడా కొన్ని ప్రోత్సాహకాలు అందిస్తుందని ఆశించాం కానీ గత రెండు మూడేళ్లుగా బడ్జెట్ లక్ష్యాన్ని మించి పన్నులు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజల్లో కూడా నిజాయితీగా పన్నులు చెల్లించే వైఖరి పెరిగిందినేది మరచి పోయి అధిక పన్నులు వేసేందుకే పన్నాగాలకు పూనుకోవడం హేమమైన చర్యన్నారు. విద్య , వైద్యం వంటి అత్యవసర ఖర్చులకోసం అప్పులు చేసి ఆర్థికంగా చితికి పోతున్న మధ్యతరగతి జీవులకు ఈ బడ్జెట్లో ఊరట లభిస్తుందని ఆశిస్తే ఊసురుమని పించిన బడ్జెట్ ఇది అన్నారు. మొదటిసారి బిజెపి మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ కార్మిక విద్యార్థి ఉద్యోగ సంఘాలు, స్వదేశీ జాగరణ మంచ్ చెందిన ప్రతినిధి బృందం కలసి మొత్తుకున్న "తగ్గేదేలే..!" అని కేంద్రం మొండిగా వ్యవహరించి, మోదీ మార్క్ చూయించుకున్నారని అన్నారు. ఆఖరుకు తెలంగాణ (దక్షిణ భారత్) నుండి 8 ఎమ్మెల్యేలు, 8 పార్లమెంట్ సెగ్మెంట్లు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న కేంద్రం తెలంగాణకు బడ్జెట్ గుండుసున్న చూపిందని అసహనం వ్యక్తం చేశారు.

## కేంద్రబడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

### - బి. భాస్కర్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్ అన్నారు .శనివారం మహబూబ్ నగర్ జిల్లా జనరల్ కౌన్సిల్ కు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు.ఈ కౌన్సిల్ కు పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు మారుతీ అధ్యక్షత వహించగా ,పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్ మాట్లాడుతూ ,నిన్నటి నుండి జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాని అభివృద్ధి చేయాలని అని అన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం 10% కేంద్ర బడ్జెట్ లో కేటాయించాలని ఉన్న కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి అంటే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి అన్ని వసతులతో కూడిన ఉచిత నాణ్యమైన విద్యను అందించాలని అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పేద విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తామని రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30% నిధులు కేటాయించకుండా విద్యారంగానికి మొండి చేయి చూపింది. విద్యార్థి సంఘాలుగా అట్లాగే విద్యావంతులు అందరు కలిసి కనీసం విద్యారంగానికి 15% నిధులు అన్న కేటాయించి విద్యను కాపాడాలని గొంతెత్తుతున్నారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది వెంటనే పెండగా ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ కాస్మోటిక్ చార్జీలు మెస్ చార్జీలు పెంచాలని అని అన్నారు. లేని యెడల మా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమలు చేస్తామని అన్నారు.అదేవిధంగా సి. వెంకటేష్ టీ యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ,సమాజం పట్ల జరుగుతున్న పరిణామలపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి విద్యార్థి అధ్యయనం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం, నాయకులు వెంకటేష్, శ్రీకాంత్, రాకేష్, వినయ్, వెంకటేష్, చంద్రశేఖర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి - ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్:** యువత,విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలనీ నారాయణపేట ఎక్సైజ్ సిఐ అశోక్ కుమార్ అన్నారు. డ్రగ్స్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం మైనారిటీ జూనియర్ కళాశాల నారాణ పేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ , ఎక్సైజ్ ఎస్సైలు గురువయ్య , శిరీష, సివిల్ ఎస్సై వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్,అధ్యాపకులు జహీరుద్దీన్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ కం డిప్యూటీ వార్డెన్ ఇంతియాజ్ అహ్మద్ ,కళాశాల పిడి వి విజయ్ కుమార్, కళాశాల హెల్త్ సూపర్వైజర్ హస్నుద్దీన్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

### కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అని శెట్టి నాగేంద్ర



**చారకొండ:మేజర్ న్యూస్ :** మండలంలోని శాంతి గూడెం గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా నాలుగు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లను బిగించడం జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ జానకి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్యామ్, ఆది, తిర్మల్, తోట రవి లైన్ మెన్ వెంకటయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు హాకీ స్టిక్స్,గోల్ బాల్స్...అందజేసిన న్యాయవాది అశోక్ గౌడ్



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం నాడు విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో హాకీ స్టిక్స్,గోల్ బాల్స్ ను మండలంలోని అధికారుల చేత అందించారు. మదనాపురం పాఠశాల నుండి జిల్లా, రాష్ట్రస్థాయిలో హాకీ క్రీడలను ఆడి ఎన్నిక కాబడిన విద్యార్థులను అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పదవ తరగతిలో 10/10 మార్కులను సాధించిన విద్యార్థులకు ఆర్థిక బహుమతిని అందించారు. జడ్పీహెచ్ఎస్ లో చదువుకున్న ఆయన పాఠశాలలో చదువుతూ క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి మధ్యలో గడపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అలాంటి వారు ముందు ముందు విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల సిబ్బంది,అధికారులు న్యాయవాది అశోక్ గౌడును ఘనంగా సత్కరించి కొనియాడారు. కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి,హెడ్ కానిస్టేబుల్ విలియం మార్క్,పిఈటి రామ్మోహన్,ఆర్ఐ రాజేశ్వరి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది మహేందర్ గౌడ్,సుదర్శన్ రావు, స్టీరింగ్ కమిటీ సభ్యులు మిషేక్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ మున్సిపల్ డిపార్ట్మెంట్ వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉలిసే శ్రీనివాస్ రావు కోశాధికారి మహేశ్ ,ఉపాధ్యక్షులు గజేందర్ ,శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అనిల్, శ్రవణ్, సభ్యులు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా స్పీకర్ తో క్యాడర్,ఉద్యోగ భద్రత, జీతం పెంపు గూర్చి చర్చించడం జరిగినది తెలిపారు.ఇట్టి విషయం లో సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మాజీ కౌన్సిలర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఏడో వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకరంతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఏడో వార్డు మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు పరిశీలించారు. ఏడవ వార్డులో దాదాపు సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయితున్నట్లు మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు తెలిపారు, పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాసులు, జావిద్, సుభాని తదితరులు ఉన్నారు.

## ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలి

### - ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యం
### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి. స్వరాజ్య లక్ష్మి పాలెం, బిజినేపల్లి, లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, పాలెం, మంగనూరు ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలెం , బిజినెపల్లి, మంగనూర్ అరోగ్య ఉప కేంద్రలలో టీకా కరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు, ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యంగా పనిచేయాలని, టీకా కరణ చేసిన గర్భవతుల మరియు చిన్నారుల వివరాలను తప్పకుండా యు - విన్ పోర్టల్ లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హాజరు పట్టికను, వ్యాక్సిన్ నిల్వలను, ఒపి సేవల రికార్డులను పరిశీలించి, ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు, హై రిస్క్ గర్భవతులను ముందస్తుగా గుర్తించి వారు సురక్షిత మాతృతం పొందేలా ప్రణాళికను తయారుచేసి పర్యవేక్షించాలని తెలియజేశారు .గర్భతుల చెకప్ కోసం, పిల్లల టీకాకరణ కు 102 వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే సీజన్ నల్ వ్యాధుల వివరాలను ఆన్లైన్లో %×ఎ×ూ% పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి రక్తపోటు మరియు మధుమేహ వ్యాధులను గుర్తించుటకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి అని వైద్యాధికారులకు మరియు క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు చేశారు. పాలెం లో నీ జిల్లా సెంట్రల్ డ్రగ్ స్టోర్ నీ తనిఖీ చేసి రికార్డులను, మందుల నిల్వలను పరిశీలించారు, జిల్లాలలోని అన్ని ఆరోగ్య కేంద్రాలకు ఎప్పటికప్పుడు మందుల కొరత లేకుండా ప్రణాళికా ప్రకారం మందుల సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. రవికుమార్, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, %వీూఎజుూ% రాజేశ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు డా. ఆలోచన, డా.నారాయణ స్వామి, డా. ప్రసన్న పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు : రూ.14.97.672.లు ఆదాయం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి హుండీనీ శని వారం లెక్కించారు. స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనం కానుకల రూపేనా హుండీలో వేసిన నగదును ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సమాక్షంలో హుండీ నీ లెక్కించగా రూ 14.97.672.లు ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు శనివారం పురస్కరించుకొని శ్రీ కురుమూర్తి దేవస్థానం కు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని రాసంగాలు పెట్టి తమ తమ మొ క్కులను చెల్లించుకున్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులు బాదం వెంకటేశ్వర్లు భాస్కరాచారి ఉంద్యాల శేఖర్ వడ్డేమాన్ నాగరాజ్ కమలాకర్ కురువ రాము మండ్ల రాములు చక్రవర్ధన్ రెడ్డి రాఘవేంద్ర కురుమూర్తి వెంకటేశ్వర రెడ్డి అర్చకులు, వెంకటయ్య సత్యనారాయణ శ్రీనివాసులు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభించిన

### - జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని




**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ లో పదో తరగతి విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభోత్సవం జరిగింది ఈ ప్రారంభోత్సవానికి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అల్పాహార పథకాన్ని ప్రతి ఒక్క పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మరియు ప్రతిరోజు అల్పాహారం తీసుకుని మీయొక్క చదువులను మంచిగా చదివి ఉన్నత స్థానాలలో ఉండి ఈసారి పదో తరగతి పరీక్షలో అందరూ ఉత్తీర్ణులు కావాలని తెలిపారు అలాగే అల్పాహార పథకంలో గల 6 రకాల చిరు ధాన్యాలను ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు రోజు ఒక రకము చొప్పున విద్యార్థులకు అందించబడును.ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల అధికారి శ్రీనివాసులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి, మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి : డీఈవో రమేష్ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మంచి చదువు చెప్పడంతో పాటు విద్యార్థుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కల్వకుర్తి పట్టణంలో కొనసాగుతున్న ఉర్కొండ కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ తరగతిలోని విద్యార్థులను చదివించారు. అలాగే విద్యార్థినులను మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాలలోని అన్ని రిజిష్టర్ల పరిశీలించారు. ఉపాధ్యాయునీలు రాత్రి విధులు నిర్వహిస్తున్నారని కావున విద్యార్థినిలకు ఇంటిని మర్చిపోయే విధంగా చూసుకోవాలని, మెనూ ప్రకారం ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక భోజనాన్ని విద్యార్థినులకు అందించాలన్నారు. 10వ తరగతి విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో డిఇఓ కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, స్పెషల్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీల బృందం తదితరులు ఉన్నారు.

## కేంద్రప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేసింది..!!

### - ఇది ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్
### - సిపిఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామిరెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరం గాను శనివారం రోజు నిర్మలా సీతారామన్ చేత ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షక ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే బడ్జెట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ విమర్శించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర నమూనా బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ప్రధాని మోదిన రైతు బడ్జెట్ అంటూనే రైతు రుణమాఫీకి తగిన బడ్జెట్ కేటాయించలేదని ,విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయరంగం పారిశ్రామిక రంగం కుదేలు అవుతాయన్నారు. ఉపాధి పథకానికి తగిన నిధులు కేటాయించలేదని, కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ లు రద్దు చేయలేదని విమర్శించారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల, ఫీల్డ్ అసిస్టెంట్లు ,వివోఏ తదితర స్కీములలో పనిచేస్తున్న కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్న డిమాండ్ ను పట్టించుకోలేదని విమర్శించారు, భీమా రంగంలో 74 శాతం ఉన్న ఎఫ్డిఐ ని 100 శాతానికి పెంచడం ఎల్ఐసి ని పూర్తిగా ధ్వంసం చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఖనిజ సంపద ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడం తదితర నిర్ణయాలతో బడ్జెట్ కూడుకొని ఉన్నదని అందువల్ల ఈ నమూన బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ ,వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కేకాశప్ప తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మార్కెండెయ మహార్షి జయంతి



**చారకొండ, :** పద్మశాలుల ఆరాధ్య దైవమైనా మార్కెండెయ మహార్షి జయంతిని శనివారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మార్కెండెయ మహార్షి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఏలే పద్మ, ఇంజమూరి జయమ్మ, ఏలే జ్యోతి, సత్యవతి, నాగమణి, శివలీల, పప్పు, రజిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్య బోధన గురించి అవగాహన




**కోయిలకొండ మేజర్:** మండలంలో ఉన్న పార్లపల్లి గ్రామపంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు విద్యా బోధన ప్రేరణ గురించి సైకాలజిస్ట్ శ్రీనివాస్ అవగాహన నిర్వహించారు. విద్యార్థులు బాగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఫలితాలు తీసుకురావాలని ఈ అవగాహన కార్యక్రమంలో సూచించారు. ఈ కార్యక్రమంలో, విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి, ప్రధానోపాధ్యాయురాలు సుహార, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ రక్బీలో మెరిసిన న్యూ రిషి విద్యార్థులు



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఏడవ జూనియర్ బాల బాలికల ఛాంపియన్షిప్ 2024- 2025 రగ్బి పోటీల కు గాను జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో మహబూబ్నగర్ పట్టణానికి చెందిన న్యూ రిసీ 8 వ తరగతి శ్రీనివాస్, 9వ తరగతి ఈ. చరణ్ విద్యార్థులు ప్రతిభ చాటారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని న్యూ రిసీ పాఠశాల చైర్మన్ చంద్రకళ వెంకటయ్య విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో డైరెక్టర్లు పూజిత మోహన్ రెడ్డి శిరీష ప్రవీణ్ కుమార్, సాయి సుశాంత్, ప్రిన్సిపల్ వెంకటరమణ వ్యాయామ ఉపాధ్యాయులు విష్ణుకాంత్ గౌడ్ ఉన్నారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** వచ్చే వేసవిలో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ఉండుటకు ముందస్తు కార్యచరణ క్షేత్రస్థాయిలో తయారు చేయుటకు మండల అధికారుల బృందం,ఎంపీడీఓ జయరాం నాయక్,ఎంపీఓ భద్రు నాయక్,ఏఈలు శనివారం మండల పరిధిలోని తీగలపల్లి,సిద్దోటం,కాకర్లపహాడ్,కారుకొండ గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,కాకర్లపహాడ్ మైనుద్దీన్,వీరాంజనేయులు,తీగలపల్లి ఆశన్న,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డ్ సభ్యుడు బి. సుధాకర్ రెడ్డి మహబూబ్ నగర్ లోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందడంతో శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అడ్డాకులలో మృతిని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, దేవరకద్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శకుంతల, మాజీ ఎంపీటీసీ భీమయ్య యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి వేగనాథ్, బి.రవీందర్ రెడ్డి, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యం

**- ఎమ్మెల్యేలపై తప్పుడు ప్రచారం మానుకోండి**

**- సీఎం మంత్రులతో సన్నిహితంగానే ఉన్నాం**

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**







**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారని తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి విలేకరుల సమావేశంలో హెచ్చరించారు.ఏదో సందర్భంలో ఎమ్మెల్యేలంతా కలిస్తే దానిని అసంతృప్తితో సమావేశం ఏర్పాటు చేసుకున్నారని తప్పుడు ప్రచారాన్ని పింక్ మీడియా, బి ఆర్ఎస్ నేతలు సృష్టించారని, ఇలాంటి తప్పుడు ప్రచారంతో ప్రతిపక్ష నేతలు సంకలు సంకలు గుద్దుకుంటున్నారు.మీరు పగటి కలలు కనాల్సిందేనని ఆయన తెలిపారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.రాష్ట్ర సీఎం, మంత్రులు ఎమ్మెల్యేలకు అడిగిన వెంటనే సమయాన్ని కేటాయిస్తూ మాతో సఖ్యతతో ఉన్నారని ఎప్పటికప్పుడు మా మా నియోజకవర్గాల అభివృద్ధి కోసం సీఎం, మంత్రులను కలిసి అభివృద్ధి పనులను మంజూరు చేసుకుంటున్నామని ఆయన తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి 10% సీట్లు కూడా రావని ఆయన జోష్యం చెప్పారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు.అంతకుముందు దమగ్నాపూర్ గ్రామంలో ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యమని ఆ దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు శనివారం తన సొంత గ్రామంలోని ధమగ్నాపూర్ లో శ్రీ వాల్మీకి ఆలయ నిర్మాణానికి తన సొంత నిధులు నాలుగు లక్షల ప్రొసీడింగ్ కాపీని వాల్మీకి సంఘ నేతలకు అందజేశారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యమని ఆయన తెలిపారు రైతు భరోసా కింద ప్రతి ఒక్కరికి పెట్టుబడి సాయం అందిస్తామని మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని లబ్ధిదారులకు పథకాలు అందిస్తున్నారు అన్న ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దని అన్ని గ్రామాలలోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నిరంతరం అందజేస్తామని ఆయన తెలిపారు.రైతులకు పెట్టుబడి సాయం కింద అందిస్తున్న రైతు భరోసాను ప్రతి ఒక్కరి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు అందించలేదని ఈ ప్రజా ప్రభుత్వం అర్హత కలిగిన వారికి కొత్త రేషన్ కార్డు అందిస్తామని ఆయన తెలిపారు.భూమిలేని కూలీలకు ఆత్మీయ భరోసా కింద 12 వేలు అందిస్తామని అని తెలిపారు.మండల కేంద్రంలోని ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఇందిరమ్మ ఇళ్ళను అందించి సొంతింటి కళ ను నెరవేస్తామని అని తెలిపారు.అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆపద సమయంలో అండగా ఉండే 108 అంబులెన్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పెద్దపెట్టవేసిందని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, విండో చైర్మన్లు సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి తహసిల్దార్ కే ఎల్లన్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి రాహుల్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి ,యూత్ మండల అధ్యక్షులు రంజిత్ కుమార్ రెడ్డి, నాయకులు ప్రదీప్ రెడ్డి, ఎస్ వెంకటేష్ ,వట్టెం శివకుమార్, మహమూద్, కురువ వెంకటేష్, మధుసూదన్ రెడ్డి ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల కామన్ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును పొడిగించాలి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో 5,6,7,8,9 తరగతి అడ్మిషన్స్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల కామన్ ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ఇటీవల విడుదల చేయగా ప్రవేశ పరీక్ష దరఖాస్తుల చివరి తేదీ ఫిబ్రవరి 1,2025 వరకే ఉందని వెంటనే గడువు తేదీని పెంచాలని నాగర్ కర్నూలు జిల్లా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్ ను కలిసి గురుకుల కామన్ టెస్ట్ అప్లికేషన్ తేదీలను పొడిగించి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి తగిన సమయం ఇవ్వాలని,వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గురుకులాల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలంటే కులం,ఆదాయము సర్టిఫికెట్ అవసరం లేకుండానే అప్లికేషన్ అయ్యేదని, విద్యార్థికి గురుకుల సీటు పొందిన తర్వాతనే కులము,ఆదాయం సర్టిఫికెట్లను సంబంధిత రెవెన్యూ డిపార్ట్మెంట్ ద్వారా తీసుకువచ్చే వాళ్ళని,కానీ ప్రస్తుతం ఇప్పుడు కొత్త విధానం ప్రకారం కులం మరియు ఆదాయం సర్టిఫికెట్స్ లేకపోతే అప్లికేషన్ కావడం లేదని అన్నారు. నిరుపేద కుటుంబాలకు కులం మరియు ఆదాయం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేయడంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల, కార్యాలయాలలో టెక్నికల్ సమస్యలు రావడం వల్ల చాలామంది విద్యార్థులు గురుకుల నోటిఫికేషన్ కి దరఖాస్తులు చేసుకోలేకపోయారని తెలిపారు. వెంటనే గురుకుల కామన్ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల తేదీలను పొడుగించి,విద్యార్థులకు దరఖాస్తులు చేసుకోవడానికి తగిన సమయం ఇచ్చే విధంగా పై అధికారులకు సూచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కమాండర్ సంపత్ కుమార్, జిల్లా నాయకులు.

## వర్గీకరణ సాధనే లక్ష్యంగా లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు

**- దాతల సహకారంతో డప్పుల వితరణ - ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య**



**లింగాల,మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ సాధనే అంతిమ లక్ష్యంగా ఫిబ్రవరి 7న చేపట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహా ప్రదర్శన సభకు హైదరాబాద్ కు వెళ్లి ఎస్సి వర్గీకరణ వ్యతిరేకులకు దీటైన సమాధానం ఇవ్వడానికి మాదిగ దండోరా కళాకారులు సమాయత్తం కావాలని డప్పు కళాకారుల మండల గౌరవ అధ్యక్షులు ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మొలక బంగారయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా తుది ఘట్టంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపట్టిన లక్ష డప్పులు వెయ్యి మంది కళాకారుల గొంతుకల కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. డబ్బులకు డప్పులకు మధ్య జరుగుతున్న పోరులో తడోపెడు తేల్చుకోవడానికి మందకృష్ణ మాదిగ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామాలలో మాదిగలను చైతన్యవంతులను చేస్తూ సన్నాహక కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. దాతల సహకారంతో తీసుకొని వచ్చినా డప్పులను మండలంలోని వివిధ గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు.వర్గీకరణ కోసం గత 30 ఏళ్లుగా ధర్మ పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న డప్పులతో హైదరాబాద్ కి వెళ్లి లక్ష డప్పులు వెయ్యి గొంతుకలా కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా మాదిగ ముఖ్య నాయకులు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి ఉప కులాలను సైతం బలోపాతం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణు బాబు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎన్టీఆర్ స్టేడియం ను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తాం.

**- సివికే కప్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**- స్పాన్సర్ అనుష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి.**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** సివికే కప్ విన్నర్ మన్నె వారి పల్లి,రన్నర్ బళ్లారి కర్ణాటక బహుమతులు అందజేశారు. అచ్చంపేట పట్టణంలో రాజు ఎన్టీఆర్ స్టేడియంలో గత పది రోజుల నుండి విజయవంతంగా కొనసాగిన సివికే కప్ ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ఫైనల్ మ్యాచ్లో విజేతగా నిలిచిన మన్నెవారిపల్లి మొదటి బహుమతి షీల్డ్ మరియు ట్రోఫీ ఐదు లక్షల రూపాయల మనీ ప్రైజ్ రెండవ బహుమతి ట్రోఫీ మరియు 3 లక్షల రూపాయల సెకండ్ ప్రైజ్ ను క్రీడాకారులకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందజేశారు. వచ్చే సీజన్లో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంలో ప్రస్తుతం ఉన్న స్టేడియం పేరు మారుస్తూ అన్ని రకాల సదుపాయాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియం ను నిర్మించడం జరుగుతుందని, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నల్లమలలో ఆడేటటువంటి ఆటగాళ్లందరూ కూడా ఐపీఎల్ ఇంటర్నేషనల్ రంజిట్రోఫిలలో ఆడే విధంగా ప్రతి ఒక్కరిని ఈ గ్రౌండ్ లో తీర్చిదిద్దడం జరుగుతుందని ఈ యొక్క టోర్నమెంట్కు సహకరించిన నిర్వాహకులు మేనేజ్మెంట్ ప్రతి ఒక్కరి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రక్షణ శాఖలోని ఉద్యోగాల పై విద్యార్థులకు అవగాహన



**నర్వ మేజర్‌న్యూస్:** వారియర్స్ డిఫెన్స్ అకాడమీ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు రక్షణ శాఖలోని ఉద్యోగాల పై అవగాహన కల్పించారు.త్రివిధ దళాలైన ఆర్మీ,నేవీ,ఎయిర్ఫోర్స్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు, వాటికి కావలసిన విద్యార్హతలు గురించి అకాడమీ డైరెక్టర్ ఎం. ఆంజనేయులు,ఆర్మీ గారు విద్యార్థులకు వివరించారు. కేవలం పదో తరగతి మరియు ఇంటర్ విద్యార్హతలతో ఈ మూడు రంగాలలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు.ఇందుకుగాను వేసవిలో నిర్వహించే ఉచిత శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని విజయం సాధించాలని ఆయన సూచించారు. దేశానికి సేవ చేసే అద్భుతమైన అవకాశం వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మన్యం, ఉపాధ్యాయులు మల్లేష్, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఎం. ఆంజనేయులు, ఆర్మీ, వారి సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు టి.పద్మలతాదేవి ఉద్యోగ విరమణ శనివారం పొందారు. ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమాని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,బృందం, అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు టి.పద్మలతాదేవి రమేష్ రాజు దంపతులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు, విద్యార్థులకు నూతన విద్య ప్రమాణాలతో విద్యా బోధనలు చేసి , విద్యార్థులు విద్యాభివృద్ధికి కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, జీహెచ్ఎం గణేష్ సింగ్, కిషోర్ కుమార్, పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి,సోమశేఖర్ గౌడ్ ,నల్లే నర్సప్ప, ఆంజనేయులు, పల్లె సురేష్ , ఆంజనేయులు, సుదర్శన్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, ఎన్. శివరాజ్, రాఘవేంద్ర, ఉపాధ్యాయులు అనిత, శ్రీనివాస్, తాయప్ప, నరేందర్,ఎంఆర్. అజయ్,సిఆర్పి అమీన్ రెడ్డి,పూర్వ విద్యార్థులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశంలో లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు : వి.రజని



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అయిన వి రజని అన్నారు శనివారం సమీకృత జిల్లా కార్యాలయంలో లో ఉద్యోగులకు మహిళల వేధింపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయాలలో తదితర ప్రదేశాలలో మహిళల శారీరిక మానసిక వేధింపులకు పాల్పడితే బాధ్యులపై చట్ట పరంగా తగిన శిక్షలు ఉంటాయని వివరించారు.ఈ సందర్భంగా పని ప్రదేశాలలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని వివరించారు .ఈ కమిటీలలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. మహిళల కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు , మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు %చీూూూూ% టోల్ ఫ్రీ నెంబర్. 15100 కాల్ చేసి పొందవచ్చు. ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చు. ఈ సందర్భంగా కే సుధారాణి జిల్లా సంక్షేమ అధికారి, ప్రమోదిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వనపర్తి ఉమాదేవి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి, ప్రమీల జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, చెన్నమ్మ తామస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆఫీసర్, అక్కడ పని చేసే ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీ గట్టు తిమ్మప్ప స్వామి

## - నేటి నుండి బ్రహ్మోత్సవాలు 4న రథసప్తమి రథోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్వార్ గ్రామ శివారులో కొండపై వెలసిన శ్రీ గట్టు తిమ్మప్పస్వామి వారు భక్తుల పాలిట కొంగుబంగారమై కొలిచే వారికి కోరిన వరాలు ఇస్తారని భక్తులు ప్రతీతి మండలం రోజులపాటు స్వామి వారిని సేవించిన వారికి సంతాన లేమితో బాధపడే వారికి సంతాన ప్రాప్తి విద్యార్థులకు విద్యను యాకార్థులకు కీర్తిని ప్రసాదిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం, సుమారు 400 ఏళ్ల క్రితం మద్వార్ గ్రామ శివారులోని గుట్టపై శ్రీ గట్టు తిమ్మ శ్రీ లక్ష్మి వెంకటేశ్వ స్వామి వెలసినట్లు ప్రతీతి. స్వామివారి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఈనెల 7 వరకు అరు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంసుందరంగా తీర్చిదిద్దారు. పూర్వం గ్రామ శివారులోని సమీపంలో పశువుల కాపరులు ప్రతిరోజు పశువులను గుట్టపై తీసుకువచ్చే వేపుకుని వెళ్లేవారట. పశువుల కాపరి ప్రతిరోజు గట్టు తిమ్మప్ప స్వామి వారు ఓ పశువుల కాపరిగా వారికి పరిచయమై వారు తెచ్చిన సద్ది తింటూ వారితో పాటు ఆటలాడుతూ ఉండేవారట. ఉన్నట్టుండి ఒకరోజు మధ్యలో నుండి మాయమై ఒక గుండులో ప్రత్యక్షమైనట్లు ఇక్కడి ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటారు. ఇన్ని రోజులు మీతో పశువుల కాపరిగా అడ్డుకున్నది తానేనని కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిరూపమే తానని వివరించినట్లు చెబుతుంటారు. పచ్చని చెట్లు ప్రాంతంలో వెలసిన గట్టు తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శించుకోవటానికి పాలమూరు జిల్లా నుండే కాకుండా ముంబై సోలాపూర్, పూణే, హైదరాబాద్ వంటి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు .భక్తుల కోసం విద్య వైద్య సదుపాయాలు కల్పించారు. ఈ నెల 4న రథసప్తమి రథోత్సవం : మద్వార్ కొండపై వెలసిన శ్రీ గట్టు తిమ్మప్ప శ్రీ లక్ష్మి వెంకటేశ్వ స్వామి. జరుగును కార్యక్రమాలు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. నేటి నుండి 7వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో కార్యక్రమ వివరములు ఈ నెల 3న సోమవారము వసంత పంచమి ఉ 8-00 గం లకు పల్లకి సేవా రాజేశ్వరావు ఇంటి నుండి శ్రీ వెంకటేశ్వర, లక్ష్మీ, పద్మావతుల ఉత్సవ మూర్తులు బయలుదేరి గ్రామములో శ్రీ సాయి సంగీత కళాబృందంచే బాలికల కోలాటము, అడుగుల భజనతో సహ గుట్ట దగ్గరకి చేరు కొందురు. అక్కడ కృష్ణానది నుండి తెచ్చిన జలాలతో స్వామి వారికి అభిషేకము చేయుదురు.రాత్రికి భజన జరుగును. సా 5-00 గం లకు ప్రభోత్సవము జరుగును. రాత్రికి భజన కార్యక్రమము జరుగును. ఈనెల 4న మంగళవారము రథసప్తమి రోజు ఉ 6-00 గం లకు పంచామృత, అభిషేకము, తులసి, పుష్పార్చన జరుగును. ఉ 11-00 గం?లకు శ్రీ లక్ష్మీ, పద్మావతి, వెంకటేశ్వరస్వామి వారికి కళ్యాణోత్సవము జరుగును. మ.2-00 గంల నుండి 4-00 గంల వరకు బాలబాలికలచే డాన్స్, కోలాటం, డా,ఆశప్ప ఆధర్యంలో అడుగుల భజన జరుగును,సా 5-00 గం?లకు రథోత్సవము జరుగును. రాత్రి 9-00గం లకు సంప్రదాయ స్వత్యతంతో కూచిపూడి నాట్య ప్రదర్శన మఖ్తల్ వారిచే మిమిక్రి, దాండియా, సాంస్కృతిక, కార్యక్రమములు డా"వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే చె ప్రారంభించెదరు. ఈనెల 5న బుధవారము రోజు ఉ 8-00 గం?లకు లక్ష్మీదేవి, పద్మావతి, వెంకటేశ్వరస్వామి వారికి పూజలు జరుగును. సా5-00 గం లకు పాల ఉట్లు కార్యక్రమము జరుగును. పాలఉట్లు అందుకున్న భక్తులకు బహుమానముగ 5 తులముల వెండి గొలుసును ఇవ్వబడును. స్వామి వారికి లక్ష్మీ ప్రతాప్రెడ్డి జాజపురం గారు కానుకగా ఇచ్చెదరు. ఈనెల 6న గురువారము ఉ 8-00 గం లకు శ్రీ మహాద్వారము గట్టు తిమ్మప్ప దేవాలయము దగ్గర ఈశ్వరాలయములో రుద్రాభిషేకము, ఉ11-00 గం లకు శివస్వాములు రుద్రాభిసేకము జరుగును. శ్రీ గట్టుతిమ్మప్ప స్వామి దగ్గర జరిగే పూజ కార్యక్రమములో చుట్టు ప్రక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదము చేయగలరని ప్రార్ధన. రాత్రి 7-00 గం?లకు గరుడ వాహన సేవ జరుగును. రాత్రి 9-00 గం!!ల నుండి భజన జరుగును. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ ధర్మకర్త వైష్ణవం సురేందర్ ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు సంతోష రెడ్డి గాళ్ళ రాములు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆశప్ప, బొంబాయి శంకరప్ప, వడ్ల సత్యనారాయణ, బుడబోయి కిష్టప్ప, పేట సౌరప్ప,గణపురం వెంకటప్ప, బాటా విశ్వనాథ్,ఎర్ర తాయప్ప, ఎర్రంకొల్ల లక్ష్మయ్య, హరికేరి సావరప్పా, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# చెప్పాము-చేశాము...చూశాము.... అంటే సరిపోదు

## -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** చెప్పాము.. చేశాము.. చూశాము.. అంటే సరిపోదని, పదో తరగతి పరీక్షా ఫలితాలలో నారాయణపేట జిల్లా ర్యాంకు ను గతేడాది కంటే మెరుగైన స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు ఇటీవలే నిర్వహించిన రివిజన్ టెస్ట్ -1 ఫలితాలపై జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజుల అధ్యక్షతన జిల్లాలోని ఎంఈఓలు, 90 పాఠశాలల హెచ్ఎంలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్, కస్తూర్బా, మాడల్ పాఠశాల రివిజన్ టెస్ట్ -1 ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తిలకించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలా పాఠశాలలలో విద్యార్థులు గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రాలలో తక్కువ మార్కులు వచ్చాయని, ఇంతకీ ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆ సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించే విధంగా ప్రత్యేక తరగతులను తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైన పాఠశాలల హెచ్.ఎం లను కలెక్టర్ వివరణ అడిగారు. గత నెలలో జరిగిన సమీక్షలో గొప్పలు చెప్పారని, ఇప్పుడు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. విద్యార్థులు సరిగ్గా చదవడం లేదని, గైర్హాజర్ అవుతున్నారని, సబ్జెక్టులు వారికి అర్థం కావడం లేదని ఏడాది చివర్లో, వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో చెబితే ఎలాగని తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైన పాఠశాలల హెచ్ఎం లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సబ్జెక్టుల ఉపాధ్యాయులు, విద్యార్థులపై కారణాలు చెప్పకుండా పాఠశాల పూర్తి బాధ్యత హెచ్ఎం లదే అని, పాఠశాలల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ఏదో మారుమూల ప్రాంతంలోని పాఠశాలల ఉత్తీర్ణత శాతం తగ్గిందంటే పర్వాలేదు కానీ జిల్లా కేంద్రానికి సమీపంలోని జాజాపూర్ పాఠశాల ఉత్తీర్ణత శాతం కూడా తగ్గిందంటే ఇంతకీ ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. పరీక్షకు గైర్హాజర్ అయిన విద్యార్థులకు మరుసటి రోజు పరీక్ష రాయించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రివిజన్ చేయించాలన్నారు. ఉత్తీర్ణత తక్కువ వచ్చిన పాఠశాలల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, రివిజన్-2 పరీక్షలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డీఈవో ను ఆమె ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలపై సీరియస్ నెస్ లేదని, ఇలాగే ఉంటే గతేడాది కంటే జిల్లా ర్యాంక్ చివరి స్థానానికి పడిపోతుందని, ఇప్పటికైనా ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎంఈఓ లు తమ తమ పరిధిలో శాయశక్తులా విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకొని, అర్థం కాని సబ్జెక్టుల చాప్టర్ల పై వీలైనంత ఎక్కువగా రివిజన్ చేయించి పరీక్షలను బాగా రాసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని కోరారు. జిల్లాలో రివిజన్ టెస్ట్-1 లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల హెచ్ఎం లతో కలెక్టర్ మాట్లాడారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో ?.. ఇతర పాఠశాలల హెచ్ఎం లకు సూచించాలని ఆమె తెలిపారు. ఇకపై రివిజన్ టెస్ట్-2 లో ఉత్తీర్ణత శాతం తగ్గితే ఆయా పాఠశాలల హెచ్ఎం లకు నోటీసులు ఇవ్వాలని, అలాగే ఈ సమీక్ష సమావేశానికి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజర్ అయిన హెచ్ఎం లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరిమానరుల, సీఎంఓ రాజేందర్, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరల్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వివిధ ప్రాథమిక పాఠశాలలకు వచ్చిన ఎఫ్.ఎల్.ఎన్. స్టడీ మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ హెచ్ఎం లకు అందజేశారు.

# పాఠశాల తరగతి గదిలో చరవాణిలను వినియోగిస్తే చర్యలు తప్పవు

## - తరగతి గదిలో వినియోగిస్తున్న రెండు సెల్ ఫోన్లను సీజ్ చేసిన డీఈవో రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ , మేజర్‌న్యూస్:** మండలంలోని గగ్గలపల్లి ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో సెల్‌ఫోన్ మాట్లాడుతున్న ఇద్దరు ఉపాధ్యాయులపై డీఈఓ రమేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇద్దరు ఉపాధ్యాయుల సెల్ ఫోన్లను సీజ్ చేశారు. శనివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గద్దలపల్లి ప్రాథమిక పాఠశాలలో తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయకుండా సెల్ఫోన్లను వినియోగిస్తున్న అంశాన్ని డీఈవో గుర్తించి, ఇద్దరు ఉపాధ్యాయులపై డిఈవో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారి చరవాణి లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ తరగతి గదిలో సెల్ఫోన్లు వినియోగిస్తే విద్యాబోధనపై ప్రభావం చూపుతోందన్న అంశంపై రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు గతంలోని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఉపాధ్యాయులకు డిఇఓ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తరగతి గదిలో సెల్ఫోన్లను వినియోగిస్తే విద్యాబోధనకు అంతరాయంతో పాటు విద్యార్థుల ఏకాగ్రత, బోధనాలపై ప్రభావం చూపుతోందన్న ఉపాధ్యాయులకు కనీస స్పృహ లేకపోవడమేంటని డిఈవో ప్రశ్నించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇకనుంచి ఏ పాఠశాలలోనైనా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ మాట్లాడడం నిషేధం అని, సీసీఏ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఈవో హెచ్చరించారు. ఉపాధ్యాయుల సెల్ఫోన్లను ప్రధానోపాధ్యాయుని కార్యాలయంలో ఉంచాలని, వివిధ అంశాలపై హాజరు తదితర అంశాలకు ఉపాధ్యాయులు తమ వినియోగించే సెల్ఫోన్లను కేవలం ప్రధానోపాధ్యాయిని కార్యాలయంలోనే వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని డిఈఓ రమేష్ కుమార్ కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయుల హాజరుపట్టికను డీఈవో పరిశీలించారు. అనంతరం తాడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా బోధనను సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. డీఈఓ వెంట మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, డిఇఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాగేందర్ ఉన్నారు.

## పల్లి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివారం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయలేదని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్లు మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు, నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య, తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం - దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధిని, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ లో కామన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అంతకు ముందు ఆయన గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా అడ్డాకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన అంబులెన్స్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ జగదీష్, డీసీసీ కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, హేమ వర్ధన్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కు ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాము ను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాముకు వచ్చిన కలెక్టర్ గోదాం వద్ద భద్రతా చర్యలను గమనించి, పరిసరాలను చూసి గోదాం పటిష్ట బందోబస్తు మధ్య ఉందని, నలువైపులా సీసీ కెమెరాల నిఘాలోనే గోదాం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్ నాయక్, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, నాయబ్ తహసిల్దార్ రాణి దేవి, బిజెపి నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎరుకలి వెంకటయ్య, టిడిపి నాయకులు రాఘువ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణకేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎలిజబెత్ రాణి తెలిపారు. పిజిటి ఫిజికల్ సైన్స్ పోస్ట్‌కు ఆసక్తికర మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పీజీ బీఎడ్ లో 50 శాతం పైన మార్కులు సాధించిన వారు ఈనెల 4వ తేదీ లోపు దరఖాస్తు చేసుకుంటే మహబూబ్ నగర్ లో డెమో మౌఖిక పరీక్షలు నిర్వహించి ఎంపిక చేస్తామని ఎలిజబెత్ రాణి తెలిపారు.

## ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రతిఒక్కరూ దైవ మార్గంలో నడవాలని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని యంగంపల్లి గ్రామంలో సీత రామచంద్రుల విగ్రహ ప్రతిష్ట, లక్ష్మీ నరసింహ స్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు, లక్ష్మీనరసింహస్వామి, సీతారామచంద్ర స్వామి, ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు, ప్రతి ఒక్కరూ దేవాలయాల్లో గడిపేందుకు రోజుకు కొంత సమయం కేటాయించాలన్నారు, ప్రశాంతతతోనే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, భూపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పడకండి వెంకటేష్, దున్న సురేష్, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## జెఆర్‌సి, వైఆర్‌సి సేవలు విస్తృతం చేయాలి : రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అనుబంధంగా పనిచేస్తున్న జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సేవలను మరింతగా విస్తృతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ , విశ్రాంత ఐఎఎస్ అధికారి అజయ్ మిశ్రా పిలుపు నిచ్చారు. శనివారం హైద్రాబాద్ లోని రాష్ట్ర రెడ్ క్రాస్ కార్యాలయంలో రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, సెక్రటరీ జనరల్ ఆచార్య బి.శ్రీరాములు లను మహబూబ్ నగర్ జిల్లా రెడ్ జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్, యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త సి. బాబుల్ రెడ్డి, రెడ్ క్రాస్ మేనేజర్ నరసింహా లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ జూనియర్ రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ కార్యకలాపాలు వేగవంతం చేయాలని సూచించారు. జాతీయ యువజన దినోత్సవం, ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం ,ప్రపంచ రక్త దాతల దినోత్సవం లాంటి కార్యక్రమాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సెక్రటరీ జనరల్ ఆచార్య బి.శ్రీరాములు మాట్లాడుతూ పాఠశాల, కళాశాల స్థాయిలో చురుకుగా పనిచేసే జెఆర్‌సి, వైఆర్‌సి వాలి%శీ%టర్లక తగిన సహకారం, ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. విరివిగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మార్గదర్శనంలో జెఆర్‌సి, వై ఆర్ సి పక్షాన అనేక కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు అశ్విని చంద్ర శేఖర్, బాబుల్ రెడ్డి , నరసింహాలు వివరించారు. జెఆర్‌సి, వైఆర్‌సి సౌత్ ఇండియా స్థాయి సదస్సు మహబూబ్ నగర్ లో నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా అజయ్ మిశ్రాను కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ ఎవో వర్మ,రాష్ట్ర జెఆర్‌సి, వైఆర్‌సి కన్వీనర్ మియాపూర్ రమేష్ వర్మ, లలిత, జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలు అశ్విని చంద్రశేఖర్, బాబుల్ రెడ్డి, మేనేజర్ నర సింహా పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన సుంకిరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను శనివారం టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. గతంలో బస్టాండ్ అవరణలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు, నిర్వహణ లోపం, అపరిశుభ్రంగా ఉండడం గమనించారు, సరైన నిర్వహణతో పాటు పరిశుభ్రమైన త్రాగునీరు ప్రయాణికులకు అందించాలని సిబ్బందికి సూచించారు, బస్టాండ్ అవణరణలో ప్రయాణికులు తెలిపిన సమస్యలను, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్

గద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : ఊట్కూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు 8008622757